ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 25, మే 2023
16 పేజీలు





-అతి త్వరలో తీరనున్న నేత్ర సంబంధిత వ్యాధులు
-రూ.70లక్షల నిధులతో అత్యాధునిక పరికరాలతో అందుబాటులోకి రానున్న కంటి ఆసుపత్రి

ఏరియా ఆసుపత్రిలో.. అందుబాటులోకి

# అరుదైన వైద్యసేవలు

2వ పేజీలో...

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రాణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16లో..

## రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ కార్యక్రమాల ప్రణాళిక తయారు చేయాలి

పోలీస్ అధికారులతో ఎస్పీ వినీత్ సమీక్షా సమావేశం

16లో..










# ఏరియా ఆసుపత్రిలో అందుబాటులోకి అరుదైన వైద్యసేవలు



**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఇప్పటికే అత్యున్నత ప్రమాణాలతో వైద్య సదుపాయాలను సరిహద్దు ప్రాంతాలలో ఉన్న నాలుగు రాష్ట్రాల ప్రజలకు సేవలందిస్తుంది. అంతేకాకుండా సుమారు రూ.70లక్షల ఎన్‌సీపి నిధులతో అత్యాధునిక పరికరాలతో కంటి శస్త్ర చికిత్సలను కూడా నెల రోజుల్లో అందుబాటులోకి రానున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో కంటి చూపు లోపంతో శస్త్ర చికిత్స అవసరమని గుర్తించబడిన వేలాదిమంది బాధితులకు మొదటగా శస్త్ర చికిత్స కొరకు ఇప్పటికే ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బుధవారం కంటి శాస్త్ర చికిత్స కేంద్రంలో మెటీరియల్ ఏర్పాటుపై ఆసుపత్రుల సమన్వయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భద్రాద్రి జిల్లాలో కంటికి సంబంధించిన శాస్త్ర చికిత్సలు కొరకు ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు ఎస్‌సిపి నిధుల నుండి రూ.70లక్షలు కేటాయించినట్లు తెలిపారు. టెండర్లు ప్రక్రియ పూర్తి అయిందని, రానున్న మూడు వారాల్లో ఈ ఆపరేషన్ థియేటర్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల నందు కంటికి సంబంధించిన శాస్త్ర చికిత్సలు చేయడానికి డాక్టర్లు ఉన్నప్పటికి పరికరాలు లేని కారణంగా ప్రజలు ఖమ్మం, వరంగల్, హైదరాబాదు వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. ఆర్థిక స్తోమతను బట్టి కొందు కంటి శాస్త్ర చికిత్సలు, లెన్సు కోసం సొంతంగా నిధులు వెచ్చిం కంటి ఆపరేషన్లు చేయించుకునేవాళ్లని చెప్పారు. ఆర్థికంగా అంత ఖర్చు చెల్లించలేని పేదలకు నాణ్యమైన కంటి సేవలు అందుబాటులోకి తేవాలని, అందుకు అయ్యే ఖర్చులకు ప్రతిపాదనలు తయారు చేయాలని, ఆసుపత్రుల జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబుకు సూచించామన్నారు. పరికరాలు ఏర్పాటుకు రూ.70లక్షల అవసరం అవుతాయని అధికారులు ప్రతిపాదనల నివేదికలు అందజేశారని చెప్పారు. ఆ ప్రతిపాదనలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ స్పందించి తకణమే ఎస్‌సీపి నిధులు రూ.70లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. త్వరితగతిన ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయించి వెంటనే శాస్త్ర చికిత్సలు మొదలు పెట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి శస్త్ర చికిత్సలు అవసరమున్నట్లు గుర్తించిన వారికి శాస్త్ర చికిత్సలు కొరకు భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సిఫార్సు చేయాలని చెప్పారు. భద్రాచలం నందు నూతనంగా ఏర్పాటు చేయనున్న కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల ప్రజలకు కార్పొరేటర్ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు. సిఫార్సు చేసిన వారికి కంటి శాస్త్ర చికిత్సలు చేయడానికి ముందు నుండి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే ఈ కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల జిల్లా ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు. ఈ కంటి పరీక్షా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలు కంటి సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ స్పష్టం చేశారు.

## రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చూడాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మే 24, ప్రభాతవార్త :**
రైస్ మిల్లుల వద్ద ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మ ంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంను ప్రణాళికాబద్ధంగా కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలన్నారు. రైస్ మిల్లుల వద్ద స్థలం సమస్య ఉంటే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వై.వి గణేష్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై రాములు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకం ఆవిష్కరణ...**

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ్యచిత్రం పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య బుధవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోటి పరీక్షలు రాసే విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు, సామాజిక వేత్తలకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. 311 పేజీలు ఉన్న ఈ పుస్తకం అవసరమున్న వారు ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) కార్యాలయంలో రూ. 150 చెల్లించి పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ ఎం. ప్రకాశ్, డీపీఆర్వో ఎండీ. రఫీ పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లాలో రైతులు పండించిన పంటలను ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైస్‌మిల్లర్లకు అలాట్ చేసిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధజత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి మంత్రి గంగుల కమలాకర్, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌరసరఫరాల శాఖ కమిషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యంకనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ శివలింగయ్య సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులను తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబడి చేసుకోవాలని, ధాన్య కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, జిల్లాలో ఇపనపటివరకు ఒకలక్ష ఐదువేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా 40వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాక అధికారి ఎం.రోజారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జి.రాంరెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాలను త్వరలో అందజేస్తా

### మంత్రి సత్యవతిరాథోడ్



**మహబూబాబాద్, మే24, ప్రభాతవార్త:**
జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలను త్వరలో అందజేస్తామని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి భవనంలో సీనియర్ జర్నలిస్టు మంత్రికి, కలెక్టర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేసి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, తెలంగాణ ఏర్పాటు నుండి జర్నలిస్టుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, రాష్ట్ర సాధనలో ముందుండి ఉద్యమంలో పాల్గొని తమ కలంతో ప్రజలను చైతన్య పరుచడంలో ముఖ్యపాత్ర పోషించామని వివరించారు. మంత్రి మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాల సమస్యను క్యాబినెట్‌లో ఆమోదింపచేసి త్వరలో ప్రభుత్వ జీవోతో స్థలాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐజెయు డబ్ల్యూహెచ్ 143 యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దినేని గుట్టయ్య, బిక్షం, ఐజెయు జిల్లా కోశాధికారి గాడిపెల్లి శ్రీహరి, జర్నలిస్టులు శేఖర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అశోక్, మహేష్, గౌస్, నవీన్, బిక్షమయ్య, రమేష్, మధు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైన గోవిందరావుపేట జట్టు

### ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
సీఎం కప్ జిల్లా స్థాయి ఆటల పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన గోవిందరావుపేట మండల జట్టు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ములుగు జిల్లా సీఎం కప్ వాలీబాల్ క్రీడాంశంలో మండల జట్టు అద్భుతంగా ఆటలు ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైందని, ఇది మండలానికి గర్వకారణమని అన్నారు. మంగళవారం కబడ్డీ క్రీడాంశంలోనూ బుధవారం వాలీబాల్ క్రీడాలోను జట్టు అద్భుతంగా రాణించి మండల ప్రతిష్టను రాష్ట్రస్థాయిలో ఇనుమండిపంజేశారని, క్రీడారులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు సీఎం కప్ వల్ల వారి ప్రతిభను రుజువు చేసుకునే అవకాశం లభించిందని, వచ్చిన అవకాశాన్ని గ్రామీణ యువత క్రీడాంశాలలో సద్వినియోగం చేసుకొని గ్రామానికి మండలానికి, జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలను తెచ్చిపెట్టారని అన్నారు. చీఫ్ మినిస్టర్ కప్ 2023 రాష్ట్రస్థాయిలో కూడా మన మండల జట్లు ప్రథమ స్థానంలో నిలిచి కప్ తీసుకురావాలని మనమందరం ఆశిద్దాం అని అన్నారు. క్రీడాకారులు కూడా తమను ఎంతగానో ప్రోత్సహించిన ఎంపీపీ శ్రీనివాసరెడ్డికి, వ్యాయామ ఉపాధ్యాయులకు కోచులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు క్రీడా వ్యాయామ ఉపాధ్యాయలు,పలువురు,అధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడల్లో భూక్య అనిల్‌కు గోల్డ్‌మెడల్

**కేసముద్రం, మే 24, ప్రభాతవార్త**



సిఎం కప్ టోర్నీ జిల్లా స్థాయి క్రీడోత్సవాల్లో ఇనుగుర్తి మండలం అయ్యగారుపల్లి గ్రామానికి చెందిన భూక్య అనిల్ 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించాడు. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న అనిల్ గతంలో యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందాడు. ఇదిలా ఉండగా జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభను ప్రదర్శించిన అనిల్‌ను ఇంటర్నేషనల్ బ్యాట్‌మింటన్ రెఫరీ కొమ్ము రాజేందర్, ఇనుగుర్తి సర్పంచ్ దార్ల రామ్మూర్తి, అయ్యగారిపల్లి సర్పంచ్ మామిడి శోభన్‌బాబు అభినందించారు.

# మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ

## - మాజీ మంత్రి సంభాని

*కల్లూరు, మే 24, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేస్తామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 48వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం కల్లూరు మండలంలోని కిష్టయ్య బంజర, యజ్ఞ నారాయణపురం గ్రామాల్లో సంభాని కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమంటూ రాహుల్





గాంధి సందేశాన్ని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన ఛార్జిషీట్‌ను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిత, అమరుల ఆశయ సాధనే కాంగ్రెస్ విధానం తెలంగాణ విద్యార్థి నిరుదోయగులకు అండగా ఉండేందుకే నిరుద్యోగ డిక్లరేషన్ రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ్ల పుల్లారావు, పోతురాజు నరేంద్ర, కల్లేపల్లి రమేష్, గోపాలరావు, మాలోతు హుస్సేన్ నాయక్, మంగోతు చుక్కా తదితరులు పాల్గొన్నారు.

## నిన్నటి వరకు శాపనార్థాలు.. నేడు పాలాభిషేకం...

*తల్లాడ, మే 24, ప్రభాతవార్త*

మొన్నటివరకు తమ ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని ఆందోళన చేసి శాపనార్థాలు పెట్టిన పంచాయితీ కార్యదర్శులు బుధవారం మండల పరిషత్ కార్యాలయం ముందు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తైనా రెగ్యులర్ చేయకపోవడంతో పంచాయితీ కార్యదర్శులు సమ్మెకు దిగగా ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శులపై ఆగ్రహంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంతో పాటు విధుల్లో చేరకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరికలు జారీచేసిన ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శులు విధుల్లో చేరి వారం రోజులు పూర్తి కాకముందే రెగ్యులర్ చేయటం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడంతో పంచాయితీ కార్యదర్శులు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసే పరిస్థితికి రావడం చూస్తే ప్రభుత్వం ఆందోళన చేస్తేనే దిగి వస్తుందని భావన ఉద్యోగుల్లో కల్పించిందనటంలో సందేహం లేదు. ఉద్యమాల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఉద్యోగులు తమ సమస్యల సాధన కోసం



మాత్రం ఉద్యమాలు చేస్తే సహించలేని స్థితిలో ఉండటం చూస్తే ప్రభుత్వ తీరు ప్రజలు గమనిస్తున్నారనేది ఉద్యోగులు అటు ప్రభుత్వం కూడా గమనిస్తుందనటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఏపిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ పంచాయతీ కార్యదర్శి వై.సువర్ణ ఉమాతో పాటు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కిరాణం షాప్‌లో అర్ధరాత్రి చోరీ

*ముదిగొండ, మే 24, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని సువర్ణపురం బస్టాండ్ సెంటర్ వద్ద ఉమేష్ కిరాణంలో మంగళవారం అర్ధరాత్రి సుమారు 12గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు షాప్ యాజమాని పల్లపాటి గోపి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని చిరుమర్రి గ్రామానికి చెందిన పల్లపాటి గోపి అనే వ్యక్తి గత 3సంవత్సరాలుగా సువర్ణాపురం బస్టాండ్ సెంటర్‌లో కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం కూడా యథావిధిగా షాపును తీసేందుకు రాగా షాపు తాళాలు పగలగొట్టి ఉండటంతో ఒక్కసారిగా భయాందోళనకు గురై లోపలికెళ్ళి చూడగా షాపులోని వస్తువులు కనిపించకపోవడంతో షాపులో దొంగలు పడినట్లు



గుర్తించారు. షాపులోని నగదుతో పాటు పెట్రోలు, సీపీ కెమెరాలు, కూల్ డ్రింక్స్, మద్యం బాటిళ్ళులను (సుమారు రూ. 60వేలు) వరకు దొంగలించినట్లు గుర్తించి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేపట్టి దోషులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రేపటి నుండి రోహిణి కార్తే ప్రారంభం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

రోహిణి కార్తె వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోకండ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తొలి రోజులలో కొద్ది కొద్దిగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు. మామూల్లుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుల్లతాయి. మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఎలా ఉంటుందో గమనిద్దాం. ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షంలో రోజులు అధిక వేడి గాలులు, ఎండ తీవ్రతలు, అగ్ని ప్రమాదాలు, ఉక్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్ధలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం, మజ్జిగా, పండలన రసాలు, కొబ్బరినీళ్ళ, నిమ్మరసం, రాగి జావ, ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది. కొంత ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా సాటి జీవులైన పశు, పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళ అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్లను అందివ్వండి. ఇలాంటి సంఘ సేవా కార్యక్రమాలు చేయడం వలన మీకున్న గ్రహబాధలు నివారణకు మార్గమే కొంత ఉపశమనం లభిస్తుంది. అంతే కాకుండా మీకు మీ కుటుంబ సభ్యులకు ఎంతో పుణ్యఫలం దక్కి అంతా మంచి జరుగుతుంది.

## ఏజెన్సీలోని సమస్యలు ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి దృష్టికి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

భద్రాచలం ఏజెన్సీలోని నెలకొని ఉన్న పలు సమస్యలను టీపీసీసీ ఎస్టీ సెల్ కార్యదర్శి తెల్లం నరేష్ ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి దృష్టికి తీసుకువెళ్ళారు. బుధవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని భద్రాచలం నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న పలు



ప్రజావ్యతిరేక విధానాలను భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్ళి అవగాహన కల్పిస్తుందని ఆయనకు తెలిపారు. పార్టీ అభివృద్దికి కృషి చేయాలని తెల్లం నరేష్‌కు ఏఐసీసీ కార్యదర్శి సూచించారు.

# నేరాలు-దారుణాలు

## సీనియర్ నాయకుడు అప్పారావు మృతి



*మధిర,మే24,ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు చిలుకూరు గ్రామసర్పంచ్ నిడమానూరు సంధ్యావంశీ మామ అయిన నిడమానూరు అప్పారావు(82) బుధవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈయన గడిచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈయనకు భార్య, ముగ్గరు కుమారులున్నారు. గ్రామంలో రైతుకుటుంబానికి చెందిన అప్పారావు చిన్ననాటినుండి కుటుంబబాధ్యతలతో పాటు గ్రామాభివృద్ధికి పాటుపడ్డారు. ఉమ్మడికుటుంబవ్యవస్థకు మూలంగా నిబద్ధతతో వ్యవహరించే అప్పారావు మృతిచెందిన విషయంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈయన పార్థివదేహాన్ని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడిరామనాథం, మండల కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు సూరంశెట్టికిశోర్‌తో పాటు వివిధపార్టీలకు చెందిన నాయకులు, సరిహద్దు ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఈయన కుటుంబానికి ప్రగాఢసంతాపాన్ని సానుభూతిని వ్యక్తంచేసారు. విషయాన్ని తెలుసుకున్న మధిర శాసనసభ్యుడు సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క,నందిని ఫోన్‌లో వీరికుటుంబాన్ని పరామర్శించారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి ఆత్మహత్య

*మధిర,మే24,ప్రభాతవార్త*



అనుమానాస్పద స్థితిలో ఓవ్యక్తి పట్టణంలోని ఉమద్యందుకాణంపై కిటికి కి తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానిక శాంతిథియేటర్‌కు సమీపంలో ఉన్న కనకదుర్గావైన్స్ పై అంతస్తులో నుండి సమీప దుకాణాలకు చెందిన వారు వస్తున్న వాసనను గమనించి వెళ్ళిచూడగా, మృతుడు ఉరివేసుకుని ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కాగా ఈసంఘటనకు సంబందించి తెలిసిన వివరాల మేరకు మృతుడు మధిర పట్టణం ఎంప్లాయిస్‌కాలనీకి చెందిన వంకదారివెంకటనారాయణ(56)గా గుర్తించారు. గడిచిన కొంతకాలంగా కుటుంబకలహాలతో మానసికంగా ఇబ్బందులు పడుతున్న మృతుడు మద్యంసేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబసభ్యులు పేర్కొనడం గమనార్హం. కాగా మృతుడు రెండురోజులుగా కనిపించకపోవడం జరిగిందని, అయితే ఇతని విషయమై ఎక్కడికి వెళ్ళాడన్న సమాచారాన్ని తెలుసుకునేందుకు ఎవరూ ప్రయత్నించలేదన్న విషయం వెలుగుచూడడం గమనార్హం. విషయాన్ని తెలుసుకుని సంఘటనాస్థలానికి చేరుకున్న మధిర సిఐ ఓ.మురళీ,పట్టణ అదనపు ఎస్ఐ స్వప్న పరిసరాలను పరిశీలించి పంచనామా నిర్వహించారు. మృతుని కొడుకు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మధిర సిహెచ్‌సికి తరలించారు.

## పైప్‌లైన్ రిపేరు పనులు

*కామేపల్లి, మే 24, ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం ముచ్చర్లలో సర్పంచ్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో పైప్‌లైన్ రిపేర్ పనులను బుధవారం నిర్వహించారు. అదే విధంగా గ్రామంలో సైడ్ డ్రైనేజీల నుండి తీసిన పూడికను డంపింగ్ యార్డ్‌కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.




## 7వ రోజుకు చేరుకుని మజ్జిగ పంపిణీ కార్యక్రమం

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సాకేతపురం (సారపాక)లో బుధవారం 7వ రోజు సారపాక నాలుగు రోడ్ల కూడలి వద్ద సుదూర ప్రాంతాల నుండే వచ్చే ప్రయాణికులకు, బాటసారులకు ఉచితంగా 1000 లీటర్ల చల్లని మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి కరిబండి శేషవతారం బీపీఎల్ ఎంప్లాయ్ సహకారించారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి వర్తకసంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, సేవకులు రాంప్రసాద్, తాళ్లూరి నాగేశ్వరరావు, జాదవుల గోవర్ధన్, అయ్యప్ప, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగర్జన సభ గోడ పత్రికలు ఆవిష్కరణ

సారపాక, ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సారపాక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల కార్యదర్శి ముvvా వెంకటేష్‌రావు మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఎన్నో మాయమాటల చెప్పి ఓట్లు వేయించుకుని ప్రజలకు చేసిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంతోకాలం నుండి పోడు కొట్టుకుని సాగు చేసుకుంటున్న గిరిజనులకు గిరిజనేతర పేద ప్రజలకు పోడు పట్టాలివ్వకుండా వారి నోటి దగ్గర కూడు లాక్కున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు పాలకులకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ఎన్నికల్లో ఇంటిస్థలం ఉన్నవారికి రూ.6లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని, అలాగే రేషన్ కార్డులు మంజూరు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని వెంటనే అర్హులందరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా వరదల నుండి ప్రజలను కాపాడుట కొరకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జరిగే పోరుగర్జన బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దాసరి జోజయ్య, ఎం.డీ.సాజిద్‌జహీర్, గుర్రం శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, చింత వెంకటేశ్వరరావు, రాము, శివ, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళకు రక్తదానం చేసిన నగేష్‌కుమార్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్పందన అనే గర్భిణీ మహిళ ప్రసవం కోసం చేరగా వైద్యులు పరీక్షించి గర్భిణీకు రక్తపరిమాణం తక్కువగా ఉందని కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించారు. దీంతో ట్రస్ట్ సభ్యులు నగేష్‌కుమార్ స్పందించి ఓ పాజిటివ్ (0+) రక్తాన్ని దానం చేసి గర్భిణీ మహిళను ఆదుకున్నారు. దీంతో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి అభినందించారు. స్పందన కుటుంబసభ్యులు నగేష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# 5 పంచాయతీలపై రాష్ట్ర గవర్నర్ సానుకూలంగా స్పందించారు

**-ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు**




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రలో వీలినం అయిన పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, పీచుకలపాడు, కన్నాయిగూడెం పంచాయతీలోని ప్రజలు విభజన వల్ల తమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, పరిపాలన విధమైన అనేక సమస్యలు ఉన్నాయని, గత నెల 17వ తేదీన భద్రాచలం వచ్చి రాష్ట్ర గవర్నర్ తమిళిసై దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై గవర్నర్ కొంతమంది ఆదివాసీ నాయకులు హైదరాబాద్ గవర్నర్ భవన్‌కు పిలిపించుకొని కులసింగా చర్చించారు. ఆ బృందంలో స్థానిక పట్టణ డాక్టర్ తెల్లం వెంకట్రావు కూడా హాజరయ్యారు. ఆ సమావేశంలో చర్చించిన విషయాలను బుధవారం సాయంత్రం డాక్టరన తెల్లం వెంకట్రావు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. 5 పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఆ ఐదు పంచాయతీలు పరిపాలన విధంగా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా ఆ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి జరగటం లేదని, ఈ ఐదు పంచాయతీలు కూడా పోలవరం ముంపు జాబితాలో లేవని గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. అన్ని విషయాలను తెలుసుకున్న గవర్నర్ తమిళిసై ఈ విషయంపై రాష్ట్రపతి, దేశ ప్రధాని దృష్టికి తీసుకువెళ్తానని, అవసరమైతే రాష్ట్రపతి, ప్రధానలను ఈ ప్రాంత ప్రజలకు కలుసుకునే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మరల మరొక సమావేశం ఉంటుందని అప్పుడు కూడా పూర్తి సమాచారంతో గవర్నర్ దృష్టికి తీసుకువెళ్తామని డాక్టర్ వెంకటరావు అన్నారు. ఈ సమావేశంలో నవాబ్, గంట కృష్ణ, విలీన పంచాయతీలో నుంచి రామకృష్ణ యాదవ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పోరాటాల ఫలితమే పోడు భూముల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం

**-సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



సిపిఎం నిర్వహించిన ప్రజా, గిరిజన పోరాటాల ఫలితంగానే నేడు సాగుదారులందరికీ హక్కుపత్రాలు ఇవ్వటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, ఈ నిర్ణయం అములు కోసం తేదీలు కూడా ప్రకటించడం హర్షించదగిన పరిణామం అని సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. వీరితోపాటు సొంత స్థలం ఉన్న వారికి అందరికీ నిర్మాణ వ్యయం కనీసం రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఇంటి నిర్మాణానికి ఉపయోగించే అన్ని పరికరాలు ధరలు పెరిగినందున రూ.3లక్షలు సరిపోవని, కనీసం రూ.5 లక్షలు ఇవ్వాలని, అలాగే ఇసుక ఉచితంగా ఇవ్వాలని, ప్రభుత్వం ఇంటి స్థలాల విషయంలో జాప్యం చేయకుండా తక్షణమే నిర్ణయాన్ని అమలు చేయాలని, తెలంగాణ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారని, దీన్ని అమలు చేసి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. అర్హులైనటువంటి పేదలందరికీ మేలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం చొరవ చేయాలని, తద్వారా పేదలకు న్యాయం చేయాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న బీసీయం9న్యూస్ కెమెరా మెన్ శేఖర్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదిలక్ష్మీ అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం రక్తం ఎక్కించాలని వైద్యులు ఆదిలక్ష్మీ కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు పట్టణంలోని రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్‌ను సంప్రదించారు. దీంతో క్లబ్ ద్వారా విషయం తెలుసుకున్న బీసీయం9 న్యూస్ కెమెరా మ్యాన్ శేఖర్ స్పందించి బీ పాజిటివ్ రక్తాన్ని దానం మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో అత్యవసర సమయంలో రక్తదానం చేసిన శేఖర్‌ను రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ తరుపున, సీపీఐ పట్టణ సమితి, పట్టణ ప్రముఖులు, కిమ్స్ ఆసుపత్రి వైద్యబృందం అభినందించారు. అదేవిధంగా ఆదిలక్ష్మీ కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ స్టేట్ సెకండ్ ర్యాంకర్‌కు జిల్లా కలెక్టర్ సన్మానం

**-దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఘనత సాధించిన కొండా సాయితేజ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన కొండా సాయితేజ అనే విద్యార్థి తెలంగాణ రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించినందుకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ బుధవారం ఆ విద్యార్థిని శాలువాతో సన్మానించి అభినందించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ పరీక్ష ఫలితాలలో 1000 మార్కులకు 990 మార్కులను కొండా సాయితేజ సాధించాడు. దీంతో డీఐవో సులోచనారాణి, కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థి తల్లిదండ్రులతో పాటు జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. మంచి ప్రతిభ కనపరిచిన సాయితేజను జిల్లా కలెక్టర్ అనుదీప్ శాలువాలతో సన్మానించి మెమోంటోను అందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆ విద్యార్థికి సూచించారు.ఈ సందర్భంగా సాయితేజ తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## పైడిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ సోదరి మృతికి సంతాపం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న పైడిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం మంగమ్మ సోదరిమణి పాయం ఆదమ్మ (55) బుధవారం అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పైడిగూడెం గ్రామం వెళ్ళి ఆదెమ్మ మృతదేహాన్ని సందర్శించి ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మృతురాలు ఆదెమ్మ కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, పెద్దనల్లబెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు, ఆ పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, కణితి లక్ష్మణ్, పొంద్రు నర్సింహారావు, రేసు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# 'నకిలీ' విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠినచర్యలు

## -సర్కిల్ పరిధిలోని డీలర్లకు పోలీస్,వ్యవసాయశాఖ హెచ్చరికలు



మధిర,మే24ప్రభాతవార్త

మధిర సబ్‌డివిజన్ పరిధిలో రానున్న వ్యవసాయసీజనుకు సంబంధించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విషయంలో నకిలీలకు తావివ్వరాదని, వీటిని అమ్మినట్లు గుర్తిస్తే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని మధిర పోలీస్‌సిఐ ఒడ్డేపల్లిమురళి డీలర్లను హెచ్చరించారు. బుధవారం మధిర పట్టణంలోని రైతువేదికలో వ్యవసాయశాఖ, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో సిఐతో పాటు ఎడిఎ కొంగరవెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు నాణ్యమైనవాటిని అందచేయాలని అన్నారు. ప్రతి డీలరు వారికి సంబంధించిన స్టాక్ రికార్డులను విధిగా నిర్వహించాలన్నారు. వ్యవసాయశాఖ ధృవీకరించిన విక్రయవ్యాపారుల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను కొనుగోలు చేయాలన్నారు. ప్రతి దుకాణంపై, జరిగే ప్రతివిక్రయంపై తమ శాఖల ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నకిలీలకు తావిస్తూ విక్రయాలు చేస్తున్నట్లు గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని, అట్టివారిపై పిడియాక్ట్‌కింద కేసులను నమోదుచేసి చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని సిఐ ఒడ్డేపల్లిమురళి తెలిపారు. ఈఅవగాహన సమావేశంలో మధిరటౌన్(అదనపు), రూరల్, బోనకల్, ఎర్రుపాలెంల ఎస్ఐలు స్వప్న, కె. శ్రీధర్, కవిత, సురేష్, వ్యవసాధికారులు విజయ భాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్, ఎఇవోలు సింధూర్, వంశీకృష్ణ, నాగసాయి. బాలకృష్ణ, డీలర్లు పాల్గొన్నారు.

# నల్లమల' ఆశయాలను కొనసాగిస్తాం : బెజవాడ

మధిర,మే24ప్రభాతవార్త

కమ్యూనిష్టు సిద్దాంతాన్ని నమ్మిన వ్యక్తిగా తుదవరకు ప్రజాసేవలో కొనసాగిన సిపిఐ మాజీ జాతీయనాయకుడు నల్లమలగిరిప్రసాద్ నేటి తరానికి మార్గదర్శిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు బెజవాడరవిబాబు పేర్కొన్నారు. నల్లమల 26వవర్ధంతిని పురస్కరించుకుని బుధవారం మధిర మండల పరిధిలోని తొండలగోపవరంలో నల్లమలగిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని అవిష్కరించారు. అలాగే మధిర పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈసందర్భంగా బెజవాడ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంగా ఉన్న మధిర మండలంలో పుట్టిన నల్లమల ఎర్రజెండాను చేతపట్టి నమ్మిన సిద్దాంతం, ఆశయాల కోసం ఉద్యమ పోరాటాలను నిర్వహించిన మహానేత అన్నారు. దేశంలో పేదమధ్యతరగతి ప్రజలు, కార్మికులు, కర్షకులు రాజ్యం చేతిలో నిర్లక్ష్యానికి గురైన



ప్రతిసందర్భంలో నల్లమలలాంటి మహానేతల పోరాటస్ఫూర్తి ఉద్యమానికి నాందిగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఊట్లకొండల్‌రావు, ఊట్లకామేశ్వరరావు, పంగాశేషగిరి, జల్లాబ్రహ్మం, చెరుకూరి వెంకటేశ్వరరావు, మంగళగిరిరామానుజం, అప్పారావు, గోపిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పల కాపాడుకుంటుంది :లింగాల

బోనకల్ ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో దాసరి నాగయ్య ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించగా వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ. 2లక్షల బిఆర్ఎస్ పార్టీ



ఇన్సూరెన్స్ చెక్కును వారి సతీమణి ఐన దాసరి స్వరూపకి, వారి కుమారునికి, కుటుంబ సభ్యులకు మండల, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బానోత్, మండల రైతు కన్వీనర్ వేమూరు ప్రసాదు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# నేడు కామేపల్లిలో అయ్యప్ప స్వామి ఆలయంకు భూమి పూజ

కామేపల్లి, మే 24, ప్రభాతవార్త :

కామేపల్లిలో అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయంకు భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప భక్త మండలి గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నమాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు భాగం రామారావు, ప్రధాన కార్యదర్శి తంగిళ్ళపల్లి తిరుపతయ్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, కామ వెంకటేశ్వర్లు, తాతా నరేష్, అజ్మీర మహేందర్, కోశాధికారి కన్నమాల రాంబాబు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కోరుతూ బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఉదయం 6గంటలకు గణపతి హోమం, 7:30 గంటలకు మృత్యుంజయ హోమం, 9:30 గంటలకు భూ కనన శుద్ధి, 5గొంటలకు సర్వదోష పరిహార శాంతి హోమం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ నెల 31న ఉదయం 8:12 నిమిషాలకు దేవాలయం శిలాస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భక్త మండలి సభ్యులు అజ్మీర భాస్కర్, అజ్మీరా మోతిలాల్, అజ్మీర కుమార్, జాటోత్ హీరోలాల్, దుంపటి



ఉపేందర్, గుగ్గిళ్ళ నిఖిల్, అమరబోయిన తిరుపతయ్య, కాశిబోయిన నవీన్, అజ్మీర బాందు, అజ్మీరా రమేష్, గొట్టం మురళి, పాపారావు, పేరసాని సందీప్, కట్టా కిషోర్, ఆంగోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ర్రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం అవమానించడమే

కామేపల్లి, మే 24, ప్రభాతవార్త :

నూతన పార్లమెంట్ భవనం ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ బుధవారం పేర్కొన్నారు. గాంధీభవన్‌లో బెల్లయ్య నాయక్ అధ్యక్షతన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును నూతన పార్లమెంట్ భవన ప్రారంబోత్స వానికి ఆహ్వానించకుండా అవమానిస్తున్న తీరుకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ.... ఈ నెల 28న మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశత్వ ధోరణికి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో నిర్వహించబోయే నిరసన దీక్షకు మద్దతుగా రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరూ హాజరురావాలని పిలుపునిస్తూ దేశ ప్రథమ పౌరురాలు గిరిజన మహిళ భారతదేశానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును భారతదేశంలోనే అత్యంత చారిత్రాత్మక ఘట్టమైన నూతన పార్లమెంట్ భవన ప్రారంబోత్స వానికి ఆహ్వానించకుండా అవమానించడం బాధాకరమన్నారు.




# బాధ్యతలు స్వీకరించిన 'భరత్' విద్యాసంస్థలకు నూతన డైరెక్టర్‌లు



మధిర,మే24ప్రభాతవార్త

పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ భరత్ టెక్నోస్కూల్ యాజమాన్యం ప్రక్షాళనలో బాగంగా కొత్తగా ఇరువురు డైరక్టర్లను నియమించి బాద్యతలను బుధవారం అప్పగించారు. విద్యాసంస్థల అధినేత శీలంవెంకటరెడ్డి, విద్యాలతలు తమ బంధువులైన కృష్ణారెడ్డి, రమ్యారెడ్డిలకు యాజమాన్య బాద్యతల్లో బాగస్వామ్య కల్పించారు. పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, డీన్ కటికలరవీందర్‌రెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశం అయ్యారు. మారుమూల ప్రాంతంగా ఉన్న మధిర పట్టణంలో పేదమద్య తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తూ వందలాదిమందికి అత్యున్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడిన సంస్థ మరింత మెరుగైన రీతిలో విద్యాభోదనను అందించేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఈకార్యంలో ప్రతిఒక్కరం బాద్యతాయుతంగా కృషిచేయాలని డైరెక్టర్లు కృష్ణారెడ్డి, రమ్యారెడ్డి కోరారు. ఉమా, స్రవంతి, అజీమ్, నాగరాజు, త్రివేణి, పద్మ, రాజ్యలక్ష్మి ఉన్నారు.

# చిరస్మరనీయుడు నల్లమల్ల



బోనకల్ ప్రభాతవార్త:

చిరస్మరణీయుడు, ప్రజా నాయకుడు నల్లమల్ల గిరిప్రసాద్ అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని కలకోట గ్రామంలో నల్లమల్ల గిరిప్రసాద్ 26 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకి పట్టి పోరాడారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా రాజ్యసభలో కమ్యూనిసుట పక్ష నాయకునిగా పనిచేసిన గిరిప్రసాద్ ఎప్పుడు ఎక్కడ తన మార్గాన్ని బీడి రాజీ ధోరణిని ప్రదర్శించలేదని, తనదైన పంథాలో రాజకీయాలను నడిపిన గిరిప్రసాద్ 1980 దశకంలో పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు చుక్కానిలా నిలిచారన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ ప్రభుత్వాల తప్పిదాలను ఎత్తి చూపుతూ రాజకీయాలకు ఒక కొత్త ఒరవడిని తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యంగల ఏలేషు, బలుగూరి అచ్చయ్య మాతంగి, శ్రీనివాసారావు, మాతంగి జనార్ధన్, యంగల సునీత తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకంటి, అండగా ఉంటా: బీపీ నాయక్

బోనకల్ ప్రభాతవార్త:

బోనకల్ గ్రామానికి చెందిన మోర్ల వెంకటరాములు, మోర్ల లక్ష్మి కుటుంబ సభ్యులో ఒకరు పాముకాటుకు గురైన విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ వెంటనే ఖమ్మం ఆసుపత్రికి వెల్లి పరామర్శించి తన ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో బీసీ నాయక్‌తో పాటు వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు నల్లబోతు రమేష్, నల్లగట్టు ప్రవీణ్‌కుమార్, ధనుష్ పాల్గొన్నారు.




## బాయిబాట సందర్భంగా ప్రత్యేక సమావేశం

కొత్తగూడెం టౌన్, మే 24 - ప్రభాతవార్త:



బాయిబాట కార్యక్రమంలో భాగంగా సింగరేని కొత్తగూడెం ఏరియా పీవీకే 5 షాఫ్ట్‌లో ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్‌కు జనరల్ సెక్రటరీ త్యాగరాజు పాల్గొని 11వ వేజ్‌బోర్డు గురించి వివరించారు. ఏ పబ్లిక్ సెక్టార్‌లో లేని విధంగా సింగరేణి గని కార్మికులకు మెరుగైన ఒప్పందం జరిగిందని వివరించారు. ముందు రోజుల్లో సింగరేణి పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడినడ, జనక్ ప్రసాద్, జాతీయ సంఘాల నాయకులు పాల్గొని అలవెన్సు పై 25 శాతం ఒప్పందం జరిగిందన్నారు.

## నేడు కిన్నెరసాని నీటి సరఫరాకు అంతరాయం

కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 24 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని 20, 21, 23, 33 వార్డుల్లో కిన్నెరసాని పైప్‌లైన్ లీకేజీలు, మరమ్మతుల కారణంగా గురువారం నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు ఈ విషయాన్నిగ మనించి తమకు సహకరించాలని కోరారు.

## విద్యార్థినులకు కలెక్టర్ సత్కారం

ములకలపల్లి, మే 24 ప్రభాతవార్త :



ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించినందుకు జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో బుధవారం డీఐఈవో సులోచన రాణి సమక్షంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ములకలపల్లి కళాశాలకు చెందిన కాకి అనూష ఎంపీసీలో 984, షేక్ అజ్మతున్నీసా బైపీసీలో 984 మార్కులు అత్యధికంగా సాధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి పేరుతెచ్చుకోవడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ అనుకున్న విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# గానుగపాడులో గాలి బీభత్సం

- భారీ వృక్షాలు నేలమట్టం...

విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు

- పలు గృహాలు ధ్వంసం...

గందరగోళంలో గ్రామ ప్రజలు

చంద్రుగొండ, మే 24 - ప్రభాతవార్త:

గానుగపాడు గ్రామంలో కనీవినీ ఎరుగని రీతిలో గాలి దుమారానికి వందల ఏళ్ల నాటి భారీ వృక్షాలతో పాటు విద్యుత్ స్తంభాలు నేలమట్టం అయ్యాయి. ఆఖరికి రోడ్ల వెంట నడుచుకుంటూ వెళ్తున్న మనుషులు మొత్తం కొట్టుకుపోయే విధంగా బుధవారం గానుగపాడులో గాలి దుమారంపై గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... మండలంలోని గత కొన్ని రోజుల నుంచి ప్రతీ రోజు ఏదో ఒక చోట గాలి దుమారంతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం మండలంలోని



ఎక్కడా లేని గాలి దుమారం ఒక్క గానుగపాడులోనే వచ్చిన గాలి దుమారానికి ఆ గ్రామంలో వందల సంవత్సరాలు నాటి వృక్షాలు నేలమట్టం అయ్యాయి. అదే విధంగా విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. రేకుల షెడ్డు సైతం రేకుల ఎగిసి ఆ గ్రామంలో ఎక్కడ పడ్డాయో తెలియడం లేదంటూ షెడ్ల యజమానులు గ్రామంలో వెతుకులాటలో కొందరు ... మరికొందరు తమ ఇండ్లపై పడనడ చెట్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామంలో సుమారు వందకు పైగా వృక్షాలు నేలమట్టం కాగా మరో పక్క ప్రభుత్వ రోడ్ల వెంట నాటిన హరితహారం మొక్కల సైతం పదుల సంఖ్యలో నేలమట్టం అయ్యాయి. కొందరు ఇండ్లకు ఆనుకొని ఉన్న భారీ వృక్షాలు విరిగిపడటంతో స్లాబ్ ఇండ్లు సైతం బీటలు మారినట్లు పలువురు తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు వేసుకున్న పాకలు సైతం గాలి దుమారానికి కొట్టుకుపోవడంతో నిరాశ్రయులయ్యారు. గ్రామంలో దాదాపు ప్రతీ ఇంట్లో ఉన్న చెట్లు కొమ్మలు విరిగి పడటంతో ఇండ్లకు సరఫరా చేసే సర్వీస్ ఎవైర్లు ముక్కలు ముక్కలైపోయాయి. లక్షల్లో ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. గత వందేళ్లలో ఇలాంటి గాలి దుమారం గానుగపాడులో ఎన్నడూ చూడలేదన్నారు. మనుషులు సైతం కొట్టుకుపోయే విధంగా గాలిదుమారం వచ్చిందన్నారు. గ్రామంలో ప్రాణ నష్టం జరగకపోయినా లక్షల్లో ఆస్తినష్టం వాటిల్లిందని వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి అధికారులతో గ్రామంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని వేడుకున్నారు.

## వివోఏల సమ్మెకు జడ్పీటీసీ మద్దతు

-సమ్మె శిబిరాన్ని సందర్శించి

మద్దతు తెలిపిన జడ్పీటీసీ తెల్లం సీతమ్మ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



గత కొన్ని రోజులుగా వీవోఏలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మెకు దిగారు. లక్ష్మీనగరంలోని వీవోఏలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ బుధవారం సందర్శించి వీవోఏలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ.. వీవోఏలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారి న్యాయమైన కోరికలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని, వారి సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీటీసీ కొర్సా చిలకమ్మ, పలువురు వీఏవోలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి

-నిరుద్యోగ మార్చ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని పట్టణంలోని యువత నిరుద్యోగులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునిశెట్టి నిఖిల్ పిలుపునిచ్చారు. స్థానిక అశోక్‌నగర్ కాలనీలో యువమోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో నష్టపోయిన విద్యార్థులకు రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని, టీఎస్‌పీఎస్‌సీని పూర్తి ప్రక్షాళన చేయాలని, లీకేజీకి బాధ్యత వహించాలని ప్రధాన డిమాండ్లతో బీజేపీ నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవినీతి, లీకేజీ, లిక్కర్ మాఫియా కుటుంబ పాలన అంతమందించడం కోసం నిరుద్యోగులు, యువత, విద్యార్థులు, బిజెపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, ఉపాధ్యక్షులు మణికంట, ఓ.సియి, ఇజ్జోడు గిరీష్, కార్యదర్వులు సాయికిరణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు సన్మానం

లక్ష్మీదేవిపల్లి, మే 24 - ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఎంపీడీవో రామారావును జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాలువ కప్పి జ్ఞాపికను అందజేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సోనా, ఎంపీటీసీ స్వాతి, కొండల్‌రావులు పాల్గొన్నారు.

## టైలరింగ్ కేంద్రాలను సందర్శించిన డీఈవో

ములకలపల్లి, మే 24 ప్రభాతవార్త:

ములకలపల్లి మండలంలో గ్రామాల్లో టైలరింగ్ కేంద్రాలను డీఈవో సోమశేఖర శర్మ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు అందించిన యూనిఫాంను క్లాత్‌లను ముందస్తు ప్రణాళికతో మార్చిలోనే పాఠశాలలకు అందించారు. అయితే హెచ్‌ఎంలు టైలర్ల వద్దకు వాటిని చేర్చి నూతన డిజైన్ల ప్రకారం రెండు జతల యూనిఫాంను పాఠశాలలు తెరిచే సరికి ముందస్తుగా కుట్టిస్తుండటంతో టైలరింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి క్లాత్ నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టైలర్లను సమన్వయం చేసుకుని మే 31 నాటికి యూనిఫాం పాఠశాలలకు చేర్చి పిల్లలకు అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈవో, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సైదులు, అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజు శేఖర్, గణాంక అధికారి సతీష్‌కుమార్, టైలర్లతో పాటు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్లు ఉన్నారు.



# పేదింటి ఆడపిల్లలకు మేనమామ మన సీఎం కేసీఆర్

- సుజాతనగర్ మండలంలో 22 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు
- పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా



*సుజాతనగర్, మే 24 - ప్రభాతవార్త:*

పేదింటి ఆడపిల్లలకు మేనమామ మన సీఎం కేసీఆర్ అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సుజాతనగర్ మండలంలోని 22 మంది లబ్ధిదారులకు సుమారు రూ.22,02,552 విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే రోల్‌మోడల్ అని అన్నారు. ప్రజలకు నితనయం సేవ చేయడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా విజయలక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఎంఆర్‌వో సునీల్‌రెడ్డి, సర్పంచ్‌లు రవి, హాతీరాం, సత్యనారాయణ, జేత్రాం, బోడా గణేష్, రెవెన్యూ సిబ్బంది, కల్యాణలక్ష్మీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండలాలకు చేరుకుంటున్న పాఠ్యపుస్తకాలు

*జూలూరుపాడు, మే 24 - ప్రభాతవార్త:*



సర్కార్ బడిలో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్‌కు ధీటుగా వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన, గుణాత్మక విద్య అందించేందుకు ప్రభుత్వ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కలెక్టర్ ఆదేశానుసారం పాఠశాల పున: ప్రారంభం రోజున విద్యార్థుల చేతుల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు అందేలా ఏర్పాట్లలో భాగంగా పాఠ్యపుస్తకాల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని డీఈవో సోమశేఖరశర్మ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. జూన్ 7వ తేదీ నాటికి పాఠ్యపుస్తకాలు అన్ని మండలాలకు చేరుకోనున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, ఇంచార్జి ఎస్‌వీ రవిప్రతాప్, బాలు, వెంకట్‌లు పాల్గొన్నారు.

## యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాలకు వీధికుక్కల తరలింపు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 24 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపాలిటీలో స్పెషల్ శానిటేషన్‌లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వార్డుల వారీగా వీధి కుక్కలను పట్టించడం జరిగింది. పట్టిన కుక్కలను యానిమల్ బరన్త్ కంట్రోల్, వ్యాక్సిన్ వేయించి వదిలివేయాలని ఆదేశించారు. పెంపుడు కుక్కలను ఇంట్లో నుంచి బయటికి రాకుండా చూసుకోవాలని యజమానుల పర్యవేక్షణలో మాత్రమే పెంపుడు కుక్కలను బయటికి వదలాలని, ఇతర ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వీరభద్రచారీ, అశోక్, జవాన్ రామారావు, డాగ్ క్యాచర్స్ పాల్గొన్నారు.



## ముగిసిన జిల్లాస్థాయి సీఎంకప్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, మే 24 - ప్రభాతవార్త:*



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీఎం కప్ టోర్నమెంట్ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 15 నుంచి 36 ఏళ్ల వయస్సు ఉన్న యువతీ, యువకులకు నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు మొతనతం 5 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో ఎంపికైన 876 మంది క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో ఈ నెల 22 నుంచి 24 వ తేదీ వరకు పోటీలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా క్రీడల అధికారి సీతారాం తెలిపారు. మొత్తం 13 అంశాల్లో క్రీడలు నిర్వహించారు. విజేతలకు మెమోంటోలు, మెరిట్ సర్టిఫికెట్లు ఇచ్చారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో సోమశేఖరశర్మ, అబ్జర్వర్ పుట్టా శంకరయ్యలు పాల్గొని బహుమతులు అందించారు. రాష్ట్రస్థాయిలో 28 నుంచి 31వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొనేందుకు విజేతలను 27వ తేదీ న పంపించడం జరుగుతుందని చెప్పారు.

## తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి గిరిప్రసాద్

*కొత్తగూడెం టౌన్, మే 24 - ప్రభాతవార్త:*



కార్మిక, కర్షఖ, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూ పోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలకు పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్‌కు దక్కుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు నల్లమల గిరిప్రసాద్ 26వ వర్ధంతిని బుధవారం శేషగిరిభవన్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. వై.శ్రీనివాస్‌రెడ్డి, గుత్తుల సత్యనారాయణ, కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, జర్పుల ఉపేందర్, సోమయ్య, బాజోజు రవి, కారం రమేష్‌లు పాల్గొన్నారు.




## రూ.3500 విలువైన పుస్తకాలు వితరణ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 24 - ప్రభాతవార్త:*



కొత్తగూడెంకు చెందిన మునిపల్లె లక్ష్మీ అనే మహిళ తన సొంత ఖర్చులతో గ్రంథాలయానికి రూ.3500 విలువ చేసే పుస్తకాలను బుధవారం కొత్తగూడెం జిల్లా కేంద్రం గ్రంథాలయానికి అందించారు. పాఠకుల సౌకర్యార్థం వాణిజ్య గణాంక శాస్త్రమునకు సంబంధించిన ఈ పుస్తకాలను వితరణగా అందించారు. పోటీ పరీక్షలకు సిద్ధపడి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పుస్తకాలను అందజేసిన లక్ష్మీకి గ్రంథ పాలకురాలు మణిమృదుల, చైర్మన్ దిండిగల రాజేందర్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*జూలూరుపాడు, మే 24 - ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం బుధవారం మండలంలోని మాచినేనిపేటతండా గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ భూక్యా కళావతి, జిల్లా బీఆర్ఎస్ అదకిఆర ప్రతినిధి లకావత్ గిరిబాబు, ఉప సర్పంచ్ లకావత్ బుజ్జి, సెక్రటరీ జ్యోతి, ఎఫ్ఏ మూడ్ రమేష్‌లు ప్రారంభించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తున్న ఉచిత సేవలను గ్రామస్తులంతా వినియోగించుకోవాలని కోరారు. మండల వైద్యాధికారి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ

*పాల్వంచ, మే 24 - ప్రభాతవార్త:*

పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ద్వారా జీలుగు (పచ్చిరొట్ట) విత్తనాలు పంపిణీ చేస్తున్నామని పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు డీసీఎంఎస్ వెస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో రైతులకు జీలుగులు పంపిణీ చేశారు. 30 కిలోల బస్తా రూ.2407.50 ఉండగా రైతులకు రూ.1564.80 సబ్సిడీ పోను రూ.842.70కే అందజేస్తున్నామని అన్నారు. జీలుగులు తీసుకునే రైతు కేసీఆర్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్లతో వచ్చి సొసైటీ కార్యాలయంలో పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శంభోశంకర్, సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సీఈవో లక్ష్మీనారాయణ, సుందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



# అన్ని రకాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**-మణుగూరు మండలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, లైబ్రరీ నిర్మాణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 24:** ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలు బుధవారం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను



ప్రారంభించి అనంతరం వారు మణుగూరు మండల కేంద్రంలో రూ.4కోట్ల 50లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ నిర్మాణ పనులు పరిశీలించారు. జరుగుతున్న పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరగుతుందని వెజ్, నాన్‌వెజ్‌తోపాటు కిరాణం జనరల్ స్టోర్స్, ఇతర సౌకర్యాలు కల్పిండచం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో నిర్మిస్తున్న లైబ్రరీ బిల్డింగ్ పనులు పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆగస్టు కల్లా భవనాన్ని అందుబాటులోకి వచ్చేలా పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి విద్య మెటీరియల్ పరంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు లైబ్రరీకి సంబంధించిన లైటింగ్, విద్యుత్ సౌకర్యంతోపాటు ఫర్నీచర్, ఇతర సౌకర్యాల కోసం ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎండీవో చంద్రమౌళి, ఎంపీవో వెంకటేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎక్స్‌లెంట్ హస్పటల్‌గా తీర్చిదిద్దుతాం**

**-మణుగూరు ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 24:** ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులో అన్ని రకాల మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పీహెచ్‌సీని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం వెనకడుగు వేయదన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా రూ.50లక్షల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మణుగూరు ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందజేసేలా ప్రత్యేక చొరవ చూపారన్నారు. త్వరలోనే బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండాలని కార్పోరేట్ స్థాయి వైద్యం పేదలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మణుగూరు ఏరియా ఆసుప్రతిని ఎక్స్ లెంట్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అంచెలంచలుగా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి రోజు ఓపీ 300 మంది రావడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా ప్రసూతి సేవలు అందించేందుకు అన్ని విధాల పరికరాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రతి నెల డెలివరీలు 100కుపైగా జరగాలన్నారు. మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం మండలాల నుండి డెలివరీ కోసం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా సేవలు అందించాలన్నారు. ముమ్ముందు మణుగూరు ఏరియా హస్పటల్‌ను ఎక్స్ లెంట్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ శిరీష, సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ బచ్చల భారతి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ నరేష్, డాక్టర్ సునిల్, డాక్టర్ ఆనందరావు, ఎంపీటీసీ సభ్యులు జి.కోటేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, ఆసుపత్రి వైద్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ భారత్ మిషన్ గ్రామీణ్‌పై అవగాహన సదస్సు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::** దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ ఫేస్ 2 పై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సందర్భంగా స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం ఇంకుడు గుంతలు నిర్మాణం తద్వారా రోగాలను అరికట్టడం భూగర్భజలాలు పెంపొందించుకోవడం తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం ఘనవ్యర్థముల నిర్వహణ, ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ అంశాల గురించి మలవ్యర్థ నిర్వహణపై తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, మాస్టర్ ట్రైనర్ సునీల్, సందీప్, పలు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, పీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యాలకై అటవీ అధికారులు సర్వే చేసి నివేదిక సమర్పించాలి

**-ఫారెస్టు అధికారులతో సమావేశమైన ఐటిడిఏ పీవో**

**భద్రాచలం ప్రభాతవార్త:**



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలకు గిరిజనులు వారి గ్రామాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం కల్పించడానికి అటవీ అనుమతులు త్వరితగతిన అటవీ అధికారులు సర్వే చేసి నివేదిక అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత అటవీ, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లాలో ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ఆదివాసీ గ్రామాలకు ముఖ్యంగా ములకలపల్లి, గుండాల, భద్రాచలం రేంజ్ పరిధిలోని మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి అడవులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా, గిరిజన గ్రామాలకు గిరిజనులు సురక్షితంగా చేరుకోవడానికి రోడ్డు నిర్మాణం తప్పనిసరి అని, వచ్చేది వర్షాకాలం కావున గిరిజనులు వారి గ్రామాలకు చేరుకోవడానికి చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నదని, అందుకు ఒక హెక్టార్ లోపు ఫారెస్ట్ భూమి డైవర్షన్ కోసం ఫారెస్ట్ అధికారులు రోడ్ల నిర్మాణం కొరకు అనుమతులు తప్పకుండా ఇవ్వాలని, దానికి సంబంధించిన నివేదిక త్వరలో తనకు సమర్పించాలని ఆయన అన్నారు. సంబంధిత గిరిజన సంక్షేమ, ఆర్ అండ్ బి ఈఈలు, గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి ఫారెస్ట్ అనుమతులు రాగానే పనులు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ పాల్వంచ డీఈ రాములు, అశ్వరావుపేట డీఈ రామిరెడ్డి, చర్ల ఏఈ ప్రసాద్, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య హుండీ ఆదాయం రూ.1,62,13,534లు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని హుండీలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో బుధవారం లెక్కించారు. హుండీ ఆదాయం మొత్తం రూ.1,62,13,534 వచ్చినట్లు రమాదేవీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. వచ్చిన ఆదాయంలో బంగారం 182 గ్రాములు, వెండి 1.800ల గ్రాములు, యూ.ఎస్. డాలర్స్ 200 బహ్రోయిన్ ధినర్ 1/2, ఓమన్ బైసా 100, యూ.కే ఈరో 60 , ఇంగ్లాండ్ పౌండ్స్ 10 , శ్రీలంక రూపీ 1000, యూఏఈ 10 ధిరామ్స్, క్వాటవ్ రియాహ్ 11, కువైట్ ధినర్ 1/4లు వచ్చినట్లు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చివరి సారిగా ఏప్రిల్ 06, 2023న లెక్కించామని, ఈ హుండీ 48లదని వివరించారు.



# ప్రభుత్వ స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుంచి చెల్లింపులు పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్

*ఖమ్మం, మే 24, ప్రభాతవార్త:*
ప్రభుత్వ స్థలాల్లో నివాసం, వ్యాపార నిర్మాణాలు చేపట్టి రెగ్యులరైజ్ నిమిత్తం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి వెంటనే చెల్లింపులు చేసే విధంగా అవగాహన కల్పించి చెల్లింపులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ సంబంధిత తహసీల్దార్లు, ఆర్‌డీఓలను ఆదేశించారు. బుధవారం ఐడిఓసీ లోని విడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉత్తర్వు నెం. 59 కకళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, డబుల్ బెడ్‌రూం ఇళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జీవో 59 కింద దరఖాస్తు చేసుకొని పెండింగ్ చెల్లింపులపై సంబంధిత తహసీల్దార్లు క్షేత్ర స్థాయి సందర్శన చేయాలని డిమాండ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలని దీంతో సర్వ హక్కులు వస్తాయనే విషయాన్ని తెలియజేయాలన్నారు. నిర్మాణాలకు తదితర అవసరాలకు బ్యాంకర్లు రుణాలు అందజేస్తారనే విషయాన్ని తెలిపాలన్నారు. డిమాండ్ చెల్లించకుండా అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని తెలియజేయాలన్నారు. పూర్తి స్థాయిలో చెల్లింపులు చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవం రోజున పట్టాలు ప ంపిణీ చే యడం జరుగుతుందని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పెండింగ్ దరఖాస్తులు పరిశీలించిన వెంటనే జాబితాను పంపాలన్నారు. జీపీ సెక్రటరీల ద్వారా వివాహ ధృవీకరణ పత్రాలను వెంటనే జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరిగేలా చూడాలన్నారు. గ్రామాలలో మిగిలిని ఉన్న నివాసయోగ్యమైన ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకుఉ పట్టాల జారీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ విడియో కాన్ఫిరెన్స్ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఎన్. మధుసుధన్, శిక్షణ సహాయ కలెక్ట్ మయాంక్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడి. శ్రీనివాసులు, కెలక్టర్ పర్యవేక్షకులు సత్యనారాయణ, డిటి రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# పబ్లిక్ టాయిలెట్స్ వసతులు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి

## -మున్సిపల్ కమీషనర్

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*



మున్సిపల్ కమిషనర్ శానిటేషన్, ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా 23వ డివిజన్‌లో నిర్మిస్తున్నటువంటి పార్కుని బుధవారం మున్సిపల్ కమిషనర్ సందర్శించారు. అక్కడ పార్క్ మోడిఫికేషన్ గురించి కాంట్రాక్టర్‌కి, అధికారులకు వివరించారు. పార్క్‌ని త్వరగా పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇంద్రానగర్‌లోని పబ్లిక్ టాయిలెట్, మమతా రోడ్‌లోని పబ్లిక్ టాయిలెట్, ఖానాపురంలో పబ్లిక్‌లో సందర్శించి అక్కడ వసతులను సరిగా ఉంచవలసిందిగా ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్సెపెక్టర్‌లను ఆదేశించారు. ప్రతి టాయిలెట్ శుభ్రంగా ఉంచాలని, అందులో సోప్స్, హ్యాండ్ వాష్, మిర్రర్, లైటింగ్ అన్ని సౌకర్యాలు సానిటరీ ఇన్సెపెక్టర్ సందర్శించవలసిందిగా ఆదేశించారు. లేనియెడల వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, డివై ఈ నవ్యజ్యోతి, ఎస్ఐలు పాల్గొన్నారు.

### టిఎస్ఆర్‌జేసి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన

# విద్యార్థులను అభినందించిన అడిషనల్ కలెక్టర్

*ఖమ్మం విద్యా విభాగం, మే 24, ప్రభాతవార్త:*
ఎస్ఎస్‌సి ఫలితాల్లో ఖమ్మం త్రివేణి విద్యార్థులు ఘన విజయం సాధించారు. 10 కి పది జీపీఏ సాధించిన విద్యార్థులు 11, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులు 20మంది, 9.7 పైన సాధించిన విద్యార్థులు 36 మంది, 9.5 పైన సాధించిన విద్యార్థులు 50 మంది, 9.3 సాధించిన విద్యార్థులు 66 మంది, 9.2 సాధించిన విద్యార్థులు 79 మంది, 9. జీపీఏ సాధించిన విద్యార్థులు 93 మంది 100 శాతం ఉత్తీర్ణత సాధించిన త్రివేణి విద్యార్థులు మరొక సారి ఫలితాల్లో రికార్డు సృష్టించారు. తెలంగాణ వ్యాప్తంగా గురుకుల కళాశాల ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయి మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మణిచంద్రసాయి, 128 మార్కులు, ప్రకాష్ 117 మార్కులు, శ్రావణ్ 106 మార్కులు వంద మార్కులకు పైగా ముగ్గురితోపాటు ఆరుగురు త్రివేణి విద్యార్థులు 90 మార్కులకు పైగా సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ఖమ్మం అడిషనల్ కలెక్టర్ మధుసుధన్ , ఖమ్మం డిఈఓ సోమశేఖర శర్మలు అభినందించారు. త్రివేణి విద్యా సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యా సంస్థల అధిపతి వెంకటేశ్వరరావు, సీఆర్‌ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, అకాడమిక్ ఇంచార్జి ముస్తాఫా, ఐఐటి అకాడమిక్ ఇంచార్జి అశోక్, చార్లెస్, సంధీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్‌లు విజయవంతం చేయాలి

## -ఎమ్మెల్యే పొదెం వీరయ్య

*భద్రాచలం ప్రభాతవార్త:*
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ యొక్క కరపత్రాలను భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్ యువత మేధాశక్తి పెంచుకునేందుకు చాలా చక్కని అవకాశమని, భద్రాద్రి కొత్తగూడెం 16-35 అర్హత కలిగిన జిల్లాలోని యువత యొక్క క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొనటానికి ముందుగా 7661899899కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా రిజిస్ట్రేషన్ వెబ్లింగ్‌తో కూడిన ఎస్ఎంఎస్ వస్తుందని, ఆ వెబ్ లింక్‌ను ఓపెన్ చేసి మీ వివరాలను పొందుపరిచిన తర్వాత మీకు ఒక హాల్ టికెట్ నెంబర్ ఇవ్వబడుతుందని, జూన్ 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మీరు ఏ టైంలో అయినా మీ హాల్టికెట్ నెంబర్ ద్వారా క్విజ్‌లో పాల్గొని 60 నిమిషాలలో 60 ప్రశ్నలకు జవాబులు తెలపడం ద్వారా ప్రతి నియోజకవర్గానికి మొదటి మూడు బహుమతులుగా మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండవ బహుమతి స్మార్ట్ ఫోన్, మూడో బహుమతిగా ట్యాబ్లెట్, అంతేకాకుండా ప్రోత్సాహక్క బహుమతులుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 40 బహుమతులు ఇవ్వబడతాయని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళ క్విజ్ టాపర్లకు ప్రత్యేక బహుమతి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను బహుకరించడం జరుగుతుందని, కనుక జిల్లాలోని యావత్ యువత పార్టీలకు అతీతంగా ఈ క్విజ్ కాంపిటేషన్‌లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ల నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, సరెళ్ల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, బలబద్రి మనీ, ఉబ్బ వేణు, సతీష్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల, శబరి ఏరియా కార్యదర్శి అరుణ బతికే ఉంది

## -పోలీసు, ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం

## -సీపీఐ (మావోయిస్టు) చర్ల, శబరి ఏరియా కమిటీ

*చర్ల, ప్రభాతవార్త :*
చర్ల, శబరి ఏరియా కార్యదర్శి అరుణ అనారోగ్యంతో మరణించినట్లు పోలీసులు, ప్రభుత్వం చేసిన తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని, కామ్రేడ్ అరుణకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు క్షేమంగా ఉందని సీపీఐ (మావోయిస్టు) చర్ల, శబరి ఏరియా కమిటీ బుధవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. దోపిడి పాలక వర్గాలు 2024 నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలించాలనే బహుముఖ దాడులకు పాల్పడుతున్నారని,



అంతేకాక పార్టీపై ప్రజలలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల నుండి పార్టీని దూరం చేయాలని అనేక కుట్రలు పన్నునతున్నారని, అందులో భాగంగా చర్ల-శబరి ఏరియా కార్యదర్శి అరుణ గత కొంతకాలం నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతూ సరైన వైద్యం లేక మరణించినట్లు మీడియా తప్పుడు ప్రచారణాన్ని ప్రజలందరూ నమ్మకండి అని, దోపిడి పాలకవర్గాలైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడే ప్రజలను అధైర్య పర్చడానికి ప్రజల్లో భయాన్ని సృష్టించడానికి పన్నిన ఒక ఎత్తుగడ ఇదిని పేర్కొన్నారు. కామ్రేడ్ అరుణకు ఎలాంటి అనారోగ్యా సమస్యలు లేవని, ఆరోగ్యంగా ఉంటూ విప్లవోద్యమంలో తన పాత్రను నిర్వహిస్తుందని, ప్రజలందరూ అధైర్య పడకండి. ఎస్పీ వినీత్ లాంటి పోలీసు అధికారులు దోపిడి ప్రభుత్వాల మోచేతి నీళ్లు తాగుతూ, వారు విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి ప్రజలను, విప్లవ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసి సరేండర్ చేస్తూ పార్టీపై, పార్టీ నాయకత్వంపై తప్పుడు ప్రచారం చేసినప్పటికి ప్రజలు నిజాన్ని గ్రహించాలని, ఎందుకంటే వారు వాస్తవంగా(ప్రత్యేక్షంగా) పార్టీ చూస్తూన్నారని, కేంద్ర, రాష్ట్ర పాలకవర్గాలారా పోలీసు అధికారులారా పార్టీపై, పార్టీ నాయకత్వంపై మీరు సృష్టించే తప్పుడు ప్రచారాలు పోరాడే ప్రజలను ఆపలేమనే సత్యాన్ని గ్రహించాలని, ఇకనైనా తప్పుడు ప్రచారాలను మానుకోండి అని ఆ లేఖలో పేర్కొని ఉంది.




# టీబీజీకేఎస్ కృషి ఫలితమే పదోన్నతలు

## మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*

టీబీజీకేఎస్ కృషి ఫలితమే కొండాపురం భూగర్భగని కార్మికులకు రెండో విడత సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పదోన్నతులు ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక జయశంకర్‌సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యంకు, టీబీజీకేఎస్ రాష్ట్ర




నాయకత్వంకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మిక వర్గానికి అనేక సంక్షేమ అభివృద్ధి, నూతన హక్కులు సాధించడం జరిగిందన్నారు. 2022 సంవత్సరంలో 220 మందికి అండర్ గ్రౌండ్ జనరల్ మజ్దూర్‌లకు, 2023లో 185 మంది సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌లుగా పదోన్నతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, బానోతు కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్‌నాయకులు

*అశ్వాపురం,మే24,ప్రభాతవార్త.*



అశ్వాపురం,నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాల ఆధ్వర్యంలో గొల్లగూడెం,సీతారామపురం,బీజీకొత్తూరులో చేపడుతున్న ధాన్యం కొనుగోలుకేంద్రాలను బుధవారం కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు సందర్శించారు.అకాలవర్షాలు పడుతున్నందున కేంద్రాలనుండి వెంటనే ధాన్యం మిల్లర్లకు తరలించాలని, సీతారామపురం కేంద్రంలోనే 15లారీల ధాన్యం నిలువవున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్ళగా రైతులు తమ స్వంత ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని దగ్గరలోని రైస్‌మిల్లులకు తరలించినట్లయితే ఎగుమతి,దిగుమతి ట్రాక్టర్ల కిరాయిలు సివిల్ సప్లయ్ ద్వారా అందజేస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపినట్లు కాంగ్రెస్‌నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,కుంజా జాన్,గుర్రం చెన్నయ్య, వెంకటరెడ్డి, నాగరాజు,ముత్తయ్య,రైతులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సంలో ప్రభుత్వ విప్ రేగా పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*



మణుగూరు పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్ నందు శ్రీ సీతల పరమేశ్వరీ నాభీశిల బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కలిసిన సామాజిక కార్యకర్త తార ప్రసాద్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*



మణుగూరుకు చెందిన నేనుసైతం సోషల్ రెస్పాన్సిబులిటి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక కార్యకర్త తార ప్రసాద్ బుధవారం టీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కలిసి పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్‌ల నిర్మాణాలు, ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌కు చెందిన శ్రీలక్ష్మికి రూ.24వేలు, రాజుపేట గ్రామానికి చెందిన లక్ష్మికి రూ.21వేలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ శిరీష

*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శిరీష కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, మణికంఠరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్యాన్ని నియంత్రించాలి

### -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*



ఇంధనం పొదుపు ద్వారా వాయు కాలుష్యాన్ని నియంత్రించాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం పర్యావరణరహిత జీవనశైలి అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు జీవన విధానాన్ని పర్యావరణరహిత జీవన శైలిగా మార్చుకోవాలన్నారు. తొలుత మిషన్ లైఫ్‌లో భాగంగా సీటైప్ కాలనీ నుండి జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు ఎస్.రమేష్, శ్రీనివాసమూర్తి, జె.శ్రీనివాస్, సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, ప్రవీన్, షబ్బీరుద్దీన్, బాబుల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న నిరుద్యోగ మార్చ్ విజయవంతం చేయాలి

### -బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*



ఈ నెల 27న ఖమ్మంలో జరిగే నిరోద్య మార్చ్‌కు పెద్ద ఎత్తున యువత తరలి రావాలని బీజేపీ జిల్లా , రాష్ట్ర నాయకులు జాడి దేవేంద్ర వరప్రసాద్, సీతారాంనాయక్, ఏనుగుల వెంకట్‌రెడ్డి, పున్న భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు పట్టణంలోని స్నేహ గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే ధ్యేయం అన్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంతో మంది నిరుద్యోగులు కష్టపడి పోటీ పరీక్షల కోసం చదువుకుంటే ప్రశ్నా పత్రాల లీకేజీతో నిరుద్యోగుల నమ్మకాన్ని, ఆశను రాష్ట్ర ప్రభుత్వం నిలువునా కూల్చివేసిందన్నారు. నిరుద్యోగుల పక్షాన ముందు వరసలో ఉండి బీజేపీ పార్టీ పోరాడుతుందన్నారు. అందులో భాగంగానే ఇందుకు బాధ్యతగా కేసీఆర్, కేటీఆర్‌ను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో ప్రశ్నాపత్రాల లీకేజీపై న్యాయ విచారణ జరపాలని, లీకేజీతో నష్టపోయిన విద్యార్థులకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీని పూర్తి గా ప్రక్షాళన చేలయాలన్నారు. ఈ లీకేజీకి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, ప్రశ్నాపత్రాల లీకేజీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంగా బాధ్యత వహించాలనే డిమాండ్లతో నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నిరుద్యోగ మార్చ్‌లో నిరుద్యోగులు, ప్రజాస్వామికవాదులంతా భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తొలుత నిరుద్యోగ మార్చ్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు మేర్గు రవీంద్రనాథ్, లింగంపల్లి రమేష్, దుర్గారావు, దివ్యశ్రీ, కుంజా రామకృష్ణ, సోలం సతీష్, శ్రీనివాసచారి, బీరా రమేష్, ముత్యాల వెంకటేశ్వరరావు, బ్రహ్మతేజలు పాల్గొన్నారు.



# గ్రామాలల్లో జరిగిన అభివృద్ధిని గమనించాలి

## -బోడు,కోమరారం మండలాభివృద్ధికి కృషి చేస్తా





టేకులపల్లి, ప్రభాతవార్త: గ్రామాలల్లో జరిగిన అభివృద్ధిని గమనించి రాబోయే ఎన్నికల్లో అదరించాలని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ అన్నారు. బుధవారం బోడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బోడు కోమరారం రెండు మండలాలుగా ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెల్లి బోడు, కోమరారంను రెండు మండలాలుగా ఏర్పాటు చేసేటంత వరకు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి పథకాలు చేరే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ పథకాలు అమలు చేయడం ఒక్క సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైందని కొనియాడారు. పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని వైద్యవిధానంలోకి మార్చుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది కానీ వందకు పైగా సీట్లు గెలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారు. దేశ ప్రజలకు కూడా మన రాష్ట్ర పథకాలు అందించాలని ముందుకు వెళ్తున ముఖ్యమంత్రికి వారికి చేయుత నివ్వాలని వారందరిని గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. త్వరలోనే పోడు రైతులకు పోడు పట్టాలు వస్తాయని, పోడు పట్టాలు ఇచ్చిన వెంటనే రైతుబంధు వస్తాయని అన్నారు. మీ ఇంట్లో అడబిడ్డగా పనులు జరుగుతున్నాయని హరిప్రియ తక్కువ సమయం మీ ముందుకు వచ్చారని పేర్కొన్నారు. గ్రామాలలో పర్యాటించిన పర్యాటించక పోయిన మీ ఆదరాభిమానాకు పూలతో స్వాగతం పలకడం ఎంతో అభినందనీయం అని ఎల్లప్పుడు మీకు రుణపడి ఉంటానని అన్నారు. కుల రాజకీయాలను ప్రోత్సహించడానికి కొంత మంది వాడుకోవడానికి సిద్దంగా ఉన్నారని మీ గ్రామాల్లో జరిగిన అభివృద్దిని గమనించాలని ఏ రోజు కూడా కుల పరంగా ఏ రోజు వేలెత్తి చూపించలేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి కుటుంబ సభ్యులుగా వెళ్తున్నానన్నారు. వందకు వంద శాతం మీ కోసం మీ సేవకురాలిగా పనిచేస్తానని, కచ్చితంగా మీ ఇంటి ఆడ బిడ్డగానే ఉంటానని వెనక్కి తగ్గేదే లేదని , రాజకీయ పరంగా ఇల్లందు నియోజకవర్గంలో అధికారంలో ఉన్న ఎమ్మెల్యేగా మహిళ గెలిచిన చరిత్ర లేదని, మహిళగా ఎమ్మెల్యేగా గెలిపించారు. చరిత్రను తిరగరాసేటటువంటి అవకాశం కల్పించారని అన్నారు. మరల ఇల్లందు గడ్డ మీద ఇంకొకరు వచ్చి పార్టీ మారకుండా స్వయంగా మనకు అధికారం పరంగా తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని మన కళ్ల ఎదుట కనిపిస్తున్న ప్రతిపక్ష పార్టీని గెలిపించుకుంటే అభివృద్ధిలో మరల ఐదు సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోతామని గులాభి జెండాను రెపరెపలాడించి ఇల్లందు గడ్డ మీద గెలిపించి మీ అందరి ఆశీర్వాదాలు అందించాలని ఇల్లందు చరిత్రను తీరగరాయాలని కోరారు. కోమరారం, బోడు మండలంగా మనందరం మాట్లాడుతకోవాలని సభ వేధిక మనస్పూర్తిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, పులిగండ్ల మాధవరావు, ఎంపీపీ భూక్య రాథ సైదులునాయక్, బీఆర్ఎస్ మండలఅద్యక్షకార్యదర్శి వరప్రసాద్, బోడ బాలునాయక్, ఎంపీటిసి చింత శాంతకుమారి, సర్పంచులు లక్ష్మినారాయణ, ఉపేందర్‌బాబు, జబ్బా విజయలక్ష్మి, చింత మంగమ్మ, బానోత్ విజయ, జోగ రేణుక, రైతుంబంధు సమితి అద్యక్షులు లక్కినేని శ్యామ్, బీఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ, బానోత్ రామనాయక్, కంభంపాటి చంద్రశేఖర్, జనగం కోటేశ్వరరావు, బానోత్ రవికుమార్, కృష్ణ, అనంతుల శ్రీనివాసచారి, స్థానిక గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

## జడ్పీటీసీతో సహా హజరుకాని 22మంది సర్పంచులు





కామేపల్లి, మే 24 ప్రభాతవార్త: కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగానే జరిగింది. ఎంపీపీ బానోతు సునీత రాందాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఉదయం 10:30గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం కోరం లేక గంటపాటు ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమావేశంలో ఎంపీపీ సునీత, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్‌లు ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. ప్రగతి నివేదికలను పరిశీలించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అధికారులు, ఉద్యోగులను ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలకు జవాబిదారిగా ఉండాలన్నారు. వారి భాగ్యస్వామంతోనే గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. సర్వసభ్య సమావేశంకు మండల స్థాయి అధికారులే కచ్చితంగా హాజరు కావాలని, కిందిస్థాయి సిబ్బందిని పంపించవద్దని అన్నారు. ఇరిగేషన్, పారెస్ట్, ఆర్టీసీ అధికారులు గైరాహాజర్ కావడం పట్ల ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీపీ సునీత, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. 3నెలలకు ఒకసారి మండల స్థాయిలో జరిగే అత్యంత కీలకమైన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ముచ్చటగా 3గంటలలోనే ముగిసింది. సమావేశంనకు జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ ,కో ఆప్షన్ సభ్యులుతో పాటు మండలంలో 22మంది సర్పంచులు కూడా హాజరు కాలేదు. దీంతో సమావేశం తూతూ మంత్రంగా, మొక్కుబడిగా సాగింది. అధ్యంతము ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి సమావేశాన్ని కొనసాగించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో బి.తారాదేవి, డా॥ నెల్లూరి చందన, మిషన్ భగీరథ ఏఈలు ఎం.చిరంజీవి, బి.సతీష్, వర్క్ ఇన్స్‌పెక్టర్ అంజం రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, ఏపీఎం కట్టా సురేందర్‌బాబు, పీఆర్ఏఈ వాసు, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, గుగులోత్ గబ్రునాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, సర్పంచులు మాలోత్ రామచందర్, గుంపెనపల్లి అనంత రాములు, మండల పరిషత్ సిబ్బంది, మైలవరపు సాంబశివరావు, ఐల వెంకటసత్యనారాయణచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బిజేపీ కో.అసెంబ్లీ కో.కన్వీనర్ విక్రగుంట క్రాంతి కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని నడికుడి, డీ.కొత్తగూడెం గ్రామాలలో బిజెపీ నాయకులు పర్యటించి నిరుద్యోగ మార్చ్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ .. నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పీ బండిసజయ్ హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ మార్చ్ నిర్వహిస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జీతో విచారించాలని, తెలంగాణ పబ్లిక్ కమీషన్ పరీక్షలు రాసిన నిరుద్యోగులకు ప్రభుత్వం లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, మంత్రి కేటిఆర్‌ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని తదితర డిమాండ్‌లతో బిజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, ప్రధాన కార్యదర్శులు కుర్సం వసంతరావు, కంద్రపు త్రినాధరెడ్డి, చర్ల మండల ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శేషగిరిరావు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తెల్లం చలపతి, సోషల్ మీడియా కన్వీనర్ ఖాతా రాంబాబు, తిరుపతిరావు, వెంకటేష్, తేజ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా గర్జనను జయప్రదం చేయాలి




టేకులపల్లి, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సీపీఐ పార్టీ ఆద్వర్వంలో జూన్ 4వ తేదిన తలపెట్టిన ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రాంచందర్‌నాయక్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో లక్షమంది ప్రజలతో తలపెట్టిన సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభ జయప్రదానికై పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల అమలుకై , సీపీఐ పార్టీ సమస్యల సాధనకై ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు. దళితబంధుతో పాటు గిరిజన బంధు తక్షణం అమలు చేయాలని దళిత బంధు అందరికీ వర్తింపచేయాలని, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, సొంత స్థలం ఉన్న వారికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వము పెంచిన పెట్రోల్ , గ్యాస్, డీజిల్ రేట్లను తగ్గించాలని రైతులందరికీ లక్ష రూపాయల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలని, అవుట్సోర్సింగ్ కార్మికులను ఒకటవ కేటగిరి జీతం ఇవ్వాలని వివిధ సమస్యలపై సీపీఐ పార్టీ జూన్ 4వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో తలపెట్టిన ప్రజా గర్జనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు గుగులోత్ శ్రీను, వాసం భద్రయ్య, అయిత శ్రీరాములు, తేజావత్ లక్ష్మణ్, సోని తదితరులు పాల్గొన్నారు.

## 4న కొత్తగూడెంలో ప్రజాగర్జనను విజయవంతం చేయండి



భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త: జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రజా గర్జన సభకు వేలాదిగా తరలిరావాలని ప్రజాగర్జనలో భద్రాద్రి ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ భద్రాద్రి ప్రజల గోడు ప్రజాగర్జనలో వినిపిద్దామని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఐటీడీఏ రోడ్‌లో, జగదీష్ కాలనీ, లంబాడి కాలనీ, సుందరయ్య నగర్, ఆదర్శనగర్, రాజీవ్‌నగర్, మెడికల్ కాలనీ సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా లక్షలాదిమందితో ప్రజా గర్జన జరగబోతుందని అన్నారు. కేంద్రంలో ఉన్న భాజాప ప్రభుత్వం దక్షిణ అయోధ్య భద్రాద్రిని అన్ని రకాలుగా మోసగిచ్చిందని, భద్రాద్రిప్రజలకు జరిగిన అన్యాయంపై ప్రజా గర్జన సభ ద్వారా పాలకులకు చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బత్తుల నరసింహులు, మీసాల భాస్కరరావు, కల్లూరి శ్రీరాములు, గుంజ ఏడుకొండలు, గోసుల శ్రీను, గుంజ బాలరాజు, సోము సుశీల, వంకపాటి తిరుపతి, బద్ది బాబి, హరీష్, సాయి, పండు, జాను, అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌ఫామ్



**అన్నపురెడ్డిపల్లి, మే 24, ప్రభాతవార్త**

వరి, మామిడికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌ఫామ్‌ను సాగు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమలశాఖాధికారి జీనుగు మరియన్న రైతులను కోరారు. బుధవారం మండల పరిధిలో సాగు చేస్తున్న ఆయిల్‌ఫామ్‌తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుకు కోతులు, కుక్కలు, దొంగలబెడద లేదని, ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకుని నిలబడగలవని, నాలుగు సంవత్సరాలలో దిగుబడికి వస్తాయని, తెలంగాణా ఏర్పడక ముందు టన్ను రూ. 4,248 లు ఉన్న పామాయిల్ నేడు రూ. 14,205 లు ఉందని, ఇంత అధిక డిమాండ్ ఉన్న వేరేది లేదన్నారు. బోరు, బావి తగిన వసతులతో పాటు ధరణి పుస్తకం కలిగిన రైతులు ఆయిల్‌ఫామ్‌ను సాగుచేసుకోవచ్చున్నారు. ఇదే కాక రైతులకు నచ్చిన ఉద్యాన పంటలు వేసుకున్నా తగిన సలహాలు, సూచలను ఇచ్చేందుకు తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఉద్యాన వన పంటలకు ప్రభుత్వంఅందించే రాయితీలను రైతులు వినియోగించుకుని లాభపడాలని సూచించారు. ఈయన వెంట సూపరెంటెండెంట్‌విజయకుమార్, ఏఇఓ ప్రశాంత్, సిబ్బంది ఉన్నారు.

## ప్రథమ బహుమతి సాధించిన టంగుటూరు గ్రామవాసి

**ఆలేరు, మే 24, ప్రభాతవార్త:**

ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సీఎం కప్ 2023 బ్యాట్మెంటన్‌లో జాలపు సాయి ప్రియా సన్ ఆఫ్ మదుసుదన్‌రెడ్డి ప్రథమ బహుమతి సాధించిందని టంగుటూరు గ్రామ ఎంపీటీసీ జూకంటి అనురాద అనిల్ సోమవారం రోజున ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే విజయం సాధించానని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నీల రామన్న, గ్రామస్థులు సాయిప్రియను తల్లిదండ్రులను అభినందనలు తెలిపారు.

## నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మోతె, మే 24, ప్రభాతవార్త:**

మోతె మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ కుమార్తె నిశ్చితార్థ మహోత్సవంలో కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని కాబోయే జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ గోపగాని వెంకటనారాయణ, మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, యువత అధ్యక్షులు పాషా, బీఆర్ఎస్ నాయకులు మిక్కిలినేని సతీస్, నవెల రామకోటి, పిట్టల నగేష్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగానాయక్ లేని లోటు కుటుంబానికి తీరనిలోటు

**పెన్‌పహాడ్, మే 24, ప్రభాతవార్త:**

లింగానాయక్ లేనిలోటు కుటుంబానికి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు. బుధవారం మాచారం గ్రామ పంచాయితీ పరిధిలోని గుడిబండ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగానాయక్(49) అనారోగ్యంతో మృతి చెందగా పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సాను భూతిని తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

## గిరిప్రసాద్ 26వ వర్థంతి కార్యక్రమం



**దమ్మపేట, మే 24 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో గల సిపిఐ కార్యాలయంలో తెలంగాణ సాయుద పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ 26వ వర్థంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ మాట్లాడుతూ గిరిప్రసాద్ ప్రజల కోసం తన ప్రాణాల్ని అడ్డుపెట్టి తుపాకి గుళ్లకు తన గుండెను చూపించిన వీరుడని అన్నారు. ఉభయ జిల్లాల్లో అనేక పోరాటాలు చేసి తెలంగాణ కీర్తిని దేశ నలువైపులా చాటిన మహావ్యక్తి అని అన్నారు. సిపిఐ కేంద్ర కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా పార్లమెంట్ సభ్యుడిగా, ఎమ్మెల్యేగా పదవులను అలంకరించి నిరంతరం ప్రజల కోసం పనిచేసిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, శ్రీను, నక్క నాగమణి, జాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కారం



**అశ్వారావుపేట రూరల్, మే 24 ప్రభాతవార్త:**

ఇంటర్ ఫలితాలలో ర్యాంకులు సాధించిన స్థానిక మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి బుధవారం



ఘనంగా సత్కరించారు. కళాశాలలో ప్రిన్సిపాల్ సారా అధ్యక్షతన మంచి ర్యాంకులు సాధించిన వారిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. గురుకులాల ద్వారా ఒక్కో విద్యార్థికి దాదాపు రూ.1.25లక్షలు ఖర్చు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కార్పోరేట్‌కు ధీటుగా అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల తరపున ఎంపిపిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఇళ్ళ స్థలాల కోసం జర్నలిస్ట్‌ల సమావేశం

**దమ్మపేటరూరల్,మే 23 ప్రభాతవార్త :**

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పబడుచున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తదుపరి కార్యాచరణ కొరకై మండలంలో ఉన్న జర్నలిస్టు సోదరులందరూ నేడు నిర్వహించబోయే సమావేశానికి హాజరుకావాలని టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర శ్రీనివాసరావు, మండల ప్రెస్‌క్లబ్ కార్యదర్శి షేక్ దస్తగీర్ ఓ ప్రకటనలో బుధవారం కోరారు. ఈ సమావేశం మల్లారం లో ఉన్న రైతువేధికలో నేటి ఉదయం 10గంటలకు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి యస్కే.షఫీ ఆదేశానుసారం ఈ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రెస్‌క్లబ్ లతో సంబంధం లేకుండా ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న విలేకరుల సోదరులు అందరూ హాజరుకావాలని, తదుపరి కార్యాచరణ గురించి పలు అంశాలపై ఒకరికొకరు చర్చించుకోవడానికే సమావేశం ఏర్పాటుచేయబడినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రాలలోనే గాకుండా మండలాల వారీగా కూడా పనిచేసే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించాలని,అదే విదంగా స్థానిక శాసనసబ్యులు మెచ్చా నాగేశ్వరరావు కి వినతిపత్రం సమర్పించే కార్యక్రమంలో ప్రతి జర్నలిస్టు మిత్రులు ఒకే వేదికపైకి వచ్చి కలిసిరావాలని జిల్లా ఉపాధ్యక్షులు కోరారు. సకాలంలో అందరూ హాజరయ్యేవిధంగా సహకరించాలని కోరారు.

## క్రీడలను ప్రోత్సహించాలి



**దమ్మపేటరూరల్,మే 23 ప్రభాతవార్త :**

రెండు తెలుగురాష్ట్రాల క్రికెట్ క్రీడాకారులకు స్థానిక మండల పరిదిలోని మందలపల్లి లో యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారు. పెద్దగమళ్ళ శ్రీధర్ జ్ఞాపకార్ధం మందలపల్లి టి-10 లీగ్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు యువత తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు లాంచనంగా బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. నేటి ఆధునిక ప్రపంచంలో విద్య,విజ్ఞానం తో పాటుగా క్రీడలు కూడా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు, అందుకే తెలంగాణ ముఖ్యమంత్రి పేరుతో ఇటీవల క్రీడలను ప్రారంభించడం అందరికీ తెలిసిందే అన్నారు. స్వచ్ఛందంగా క్రీడాకారులలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి క్రికెట్ దోహదం చేస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్‌కు ఎంతో గుర్తింపు ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు ఒకరినొకరు క్రీడాస్ఫూర్తితో అర్థం చేసుకుంటూ ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా ముందుకు సాగాలని ఆశించారు. ఇందుకు ఆర్థికంగా, ఇతరత్రా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మాజీ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్ మొదటి బహుమతి 30వేల రూపాయలు అందజేయగా, రెండవ బహుమతి 20వేల రూపాయలను పైడి వెంకటేశ్వరరావు, మూడవ బహుమతి 10వేలను పర్సా సత్యనారాయణ, సర్పంచ్ మడివి దుర్గలు అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మెచ్చా రఘు, పలువురు యువత, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఉపాధి హామీ పథకం

**దమ్మపేట ఏజెన్సీ,మే 24, ప్రభాతవార్త:**

మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఎంపిడివో నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఎంపిడీవోను ప్రభాతవార్త కలువగా దమ్మపేట మండల పరిధిలోని 31 గ్రామ పంచాయతీలలో చెరువులు, రోడ్లు, పంట కాలువలు, సైడ్ డ్రైన్స్ పనులు నడుస్తున్నాయని, ఉపాధి హామీ పనులు ఏప్రిల్, మే నెలలో ఎక్కువ మంది కూలీలు పని చేస్తున్నారని తెలిపారు. వారికి ఎండలు తీవ్రంగా ఉండటంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 3,091 మంది హాజరవుతున్నారని, ప్రతి వ్యక్తికి రూ. 200 కూలీ పడుతుందని తెలిపారు. జూన్ వరకు ఉపాధి హామీ పనులు జరుగుతాయని ఎంపిడీవో నాగేశ్వరరావు అన్నారు.

# ప్రభుత్వ భూమికి అక్రమ పట్టాచేసిన ఆలేరు తహసీల్దార్

**ఆలేరు, మే 24, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు హరిత హారం పేరుతో అడవులను సంరక్షిస్తూ పల్లెల్లో ప్రకృతి వనాలను పెంపొందించేందుకు కృషి చేస్తుంటే అదే రాష్ట్ర ప్రభుత్వంలోని కొంతమంది అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అదికారుల అండదండలతో ప్రభుత్వం కేటాయించబడిన భూమిలోని పల్లె ప్రకృతి వనాలను కాజేసిన ఘటన ఆలేరు మండల కేంద్రం మదనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మదనపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనంకు కేటాయించబడిన ప్రభుత్వ భూమిని ( సర్వే నెంబర్ 950/2 (30 గుంటలు), 894/2(1.10) గుంటల భూమిని అక్రమ పట్టా చేసుకున్నారు. ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య వియ్యంకుడు. పల్లె ప్రకృతి వనంకు కేటాయించిబడిన ప్రభుత్వ భూమిలో వివిధ రకాలకు చెందిన 1400 మొక్కలు నాటారు. గత రెండు సంవత్సరాల నుండి గ్రామపంచాయితీ ఆదీనంలో పల్లె ప్రకృతి వనాన్ని సంరక్షిస్తున్నారు. రిటైర్డ్ ఎంఈఓ కబకంచి కిష్టయ్య తన తల్లి కడకంచి చిన్న సోమక్క పేరుపై తాసిల్దార్‌తో కుమ్మక్కై అక్రమ పట్టా చేశారని మదనపల్లి గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండరీ మాట్లాడుతూ పట్టా చేశారని తాసిల్దార్‌ను వివరణ కోరగా మందనపల్లి సర్పంచ్ కోటగిరి న్యాయం చేయాలంటూ సర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు. ఇదే విషయంపై ఆలేరు తాసిల్దార్ రామకృష్ణను వివరణ కోరగా తనకుపై అధికారుల నుండి, సీఎం పేషి నుండి ఫోన్ చేస్తు పని చేసి పెట్టానని సమాధానం ఇచ్చారు. పైగా తనకు రెండు రోజుల గడువు ఇస్తే తిరిగి మళ్లీ భూమిని ప్రభుత్వ ఖాతాల్లో చేర్చుతానని చెప్పారు.

# పంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు

## - ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలి -నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా - ఎంపిడివో చంద్రశేఖర్

కారేపల్లి, ప్రభాతవార్త, మే 24

సింగరేణి మండలంలో 18 నూతన గ్రామ పంచాయతీల నూతన భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరి అయినట్లు ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు ఎంపిడివో కార్యాలయంలో బుదవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మండలంలోని అప్పాయిగూడెం, బజ్యాతండా, రావోజీతండా, కొత్తతండా, చిన్నమడెం పల్లి, గాదెపాడు, గేటు రేలకాయలపల్లి, గుట్టకింద గుంపు, జైత్రాంతండా, మంగలితండా, బోటితండా,గుంపెళ్లగూడెం, మట్లగూడెం, పాత కమలాపురం, పాటిమీదగుంపు, రేగులగూడెం, సూర్యాతండా , ఎర్రబోడు పంచాయతీలలో త్వరలో పంచాయతీ భవనాల నిర్మాణాలు చేపడతారన్నారు. పంచాయతీలో ప్రదానంగా సైడు డ్రైయిన్లు ముగింపు ప్రాంతంలో తప్పనిసరిగా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని పంచాయతీలకు సూచించారు అదేవిధంగా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత తప్పనిసరి అని అన్నారు. ప్రతి గ్రామానికి ముందు ప్రవేశ ముగింపు మార్గాలలో మొక్కల పెంపకం చేపట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. తప్పనిసరిగా పంచాయతీ ట్రాక్టర్ ఉదయం 6 గంటల తరువాత గ్రామాల్లో చెత్త సేకరించేందుకు వీధుల్లోకి వెళ్లాలన్నారు. పారిశుధ్యంపై అశ్రద్ద వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. రహదారి మార్గాల్లో వ్యవసాయ పరికరాలు, పశువులను కట్టివేయడం ఇతర వ్యర్ధాలు పారవేయడం చేయకూడదని అలా చేసిన వ్యక్తులపై పంచాయతీ కార్యదర్శి పదివేల రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. ట్రాక్టర్ నడిపే వ్యక్తి తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని లేనిచో సంబంధిత పంచాయతీపై చర్యలు ఉంటాయన్నారు ఆటస్థలలు లేని పంచాయతీలలో పిల్లలు ఆడుకునే ప్రదేశాలను



గుర్తించి క్రీడావస్తువులను ఏర్పాటుచేయనున్నట్లు చెప్పారు. ప్రతి పంచాయతీల్లో వైకుంఠ ధామాలను వినియోగంలోకి తీసుకరావాలని, అసంపూర్తి పనులుంటే పూర్తి చేయాలన్నారు విద్యుత్ సౌకర్యం లేనిచోట్ల పంచాయతీ నిధుల ద్వారా సౌరవిద్యుత్ లైట్లు ఏర్పాటుచేస్తామన్నారు అదేవిధంగా వ్యర్ధ పదార్దాల ద్వారా డంపింగ్‌యార్డులలో సేంద్రియ ఎరువులను తయారుచేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపివో చెరుకుమళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో విధులను నిర్వహించాలి: ఎంపిడిఓ

**-ఇష్టపడి పనిచేస్తేనే ఆశించిన ప్రతిఫలం**

కారేపల్లి, ప్రభాతవార్త, మే 24

విధుల నిర్వహణలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు ఎంపిడివో కార్యాలయంలో ఎంపివోగా పనిచేస్తూ ఖమ్మం రూరల్‌కు ఎంపివోగా బదిలీపై వెళ్లిన రాజారావును బుదవారం పంచాయతీ కార ్యదర్శులు ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు బూక్యా తిలక్‌కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపిడివో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించటం ఎంతో కష్టతరంగా ఉంటుందన్నారు. అయితే సంబందిత పనులకు సంబందించి ఇష్టంతో పనిచేస్తే అనుకున్న స్థానానికి చేరుకోవచ్చన్నారు. అందరి మన్ననలు పొందాలంటే ఎంపివోగా పనిచేసిన రాజారావు పనికి నిదర్శనంగా ఉంటారన్నారు



బాధ్యతాయుతంగా వ్యవహరించటంతో పాటు అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎంపివో చేసిన కృషిని అభినందించారు. ప్రదానంగా విధుల నిర్వహణలో అలసత్వం వహించవద్దని నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ ప్రజాప్రతినిధుల అధికారుల సలహా సూచనల మేర నడుచుకోవాలని సూచించారు సన్మాన గ్రహీత ఎంపివో రాజారావు మాట్లాడుత సమిష్టి సహకారంతో తన బాధ్యతలను నిర్వర్తించినట్లు చెప్పారు వనుల నిర్వహణలో పట్టుదల, ఆత్మవిశ్వాసం, ధైర్యంగా చేయగలననే నమ్మకం



ఉంటే ఎంతటి కష్టతరమైన పనినైనా పూర్తిచేయవచ్చన్నారు. మండల అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ నడుచుకోవాలని సూచించారు. నేడు పంచాయతీల అభివృద్ధి ఇతర పనులు పూర్తిగా పంచాయతీ కార్యదర్శుల పనితీరుపైనే ఆదారపడి ఉంటుందన్నారు. అనంతరం కార్యదర్శులు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాసరావు, ఎపివో అజయ్, తదితరులు పాల్గొన్నారు

# మానవసేవే మాధవసేవ: ఎమ్మెల్యే రాములునాయక్

## లయన్స్‌క్లబ్‌కు అభినందనలు

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

వైరా, మే24,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డులో ఉన్న కాపా మురళీకృష్ణ హాస్పిటల్ దగ్గర విడిజి2 నంబూరి మధు దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వైష్ణవి మిల్క్ నంబూరు మధు సహకారంతో పది రోజులపాటు సాగే మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఉన్న పేషెంట్స్‌కు మజ్జిగ ప్యాకెట్లను వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద



ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకెళుతున్న లయన్స్‌క్లబ్‌ను ఆయన అభినందించారు. మానవసేవే మాధవసేవ అని అన్నారు. లయన్స్‌క్లబ్ చేస్తున్న మంచి కార్యక్రమాల్లో నాకు కూడా అవకాశం కల్పించినందుకు లయన్స్‌క్లబ్ వారందరిని అభినందిస్తూ నంబూరు మధు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైస్ జిల్లా గవర్నర్2 నంబూరి మధు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, డాక్టర్ కోటయ్య, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, లయన్స్ సభ్యులు ముళ్ళపాటి సీతారాములు, పెనుగొండ ఉపేంద్రరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, ఎంపిపి పావని, కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, బిఆర్ఎస్ నాయకులు పసుపులేటి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ వాసులు రిలే నిరాహార దీక్షలు విరమణ

వైరా, మే24,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో గల 14వ వార్డులో ఎస్సీ కాలనీవాసులు గత ఆరు రోజుల నుంచి రిలే నిరహార దీక్షలు చేస్తున్న సంగతి తెలుసుకొని వారికి సరైన హామీ ఇచ్చి నిరహారర దీక్షలు చేస్తున్న కాలనీవాసులకు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ నిమ్మరసం ఇచ్చి రిలే నిరహార దీక్షలు విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, వైరా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి, వైరా మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, చింతనిప్పు కరుణాకర్‌రావు, యూతన నాయకులు మణిదీప్, తడికమళ్ళ నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఐటెంసాంగులా మారిన ఎస్‌డిఎఫ్ నిదులు

## -బిల్లుల చెల్లింపులలో జాప్యం



కారేపల్లి, ప్రభాతవార్త, మే 24

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి సంబంధించి విడుదల చేసిన ఎస్‌డిఎఫ్ నిధుల తంతు సినిమాల్లో ఐటెం సాంగులో మారిందని, పైకి నిధులు కనబడుతున్నా చెల్లింపులకు ఉపయోగపడటం లేదు. అనేక పంచాయతీలలో సంబంధిత ప్రజా ప్రతినిధులు అప్పులు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేసి నెలలు దాటుతున్నా బిల్లులు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో అనేక మంది సర్పంచ్‌లు చేసిన అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తున్నాం.ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదల చేసాం అని చెపుతున్న క్రమంలో సంబందిత పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు బిల్లులు చెల్లింపులకు ఎంపిడివో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లింపు ప్రక్రియ ప్రారంభం కాగానే ఖాతాలో జమ అయినట్లు చూపించటం లేదు. ఒక సినిమాలో కోడిని వేలాడదీసి చికెన్ తిన్నట్లుగా ఊహించుకునే విధంగా నేడు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీలకు విడుదల చేసిన నిధుల పరిస్థితి ఇదేవిధంగా మారింది. ప్రజాప్రతినిధుల బిల్లుల చెల్లింపును అర్ధం చేసుకుని నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిచో సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారుకానుంది.

## రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు

కారేపల్లి, ప్రభాతవార్త, మే 24



రైతుల సమస్యలపై అవగాహన చేసుకుని ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో పథకాలను అమలుచేస్తున్నారని బిఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండలంలో చర్లపల్లిలో బుదవారం ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అమలుచేస్తూ రైతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ భరోసా కల్పించారన్నారు జూన్ 24 నుండి 30వరకు పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం అభినందనీయమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు బారతదేశంలో తెలంగాణాను మొదటి స్థానంలో నిలిపేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా ఎంపి నామా నాగేశ్వరరావు పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధితోపాటు వైరా నియోజకవర్గానికి ఎన్నో నిధులు సమకూరుస్తున్నట్లు చెప్పారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫారం ప్రారంభం

వైరా, మే24,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ 13వ వార్డు నందు గత కొంతకాలంగా లోవోల్టేజీతో బాధపడుతున్న సమస్య పరిష్కారంగా విద్యుత్ ట్రాన్స్‌ఫారంను మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మునలిమడుగు సర్పంచ్ చింతనిప్పు కరుణాకర్, వార్డు ప్రజలు, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పమైన భూమి స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం

**ప్రదేశం వద్ద భారీ పోలీస్ బందోబస్త్**

*సత్తుపల్లి, మే 24, ప్రభాతవార్త:*
సత్తుపల్లి, కాకర్లపల్లి మధ్యలో 334 సర్వే నెంబర్‌లో గత కొంత కాలంగా జరుగుతున్న వివాదం ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ ఆదేశాల మేరకు సత్తుపల్లి తహసీల్దార్ జీ. శ్రీనివాసరావు పోలీస్ బందోబస్త్ మధ్య బుధవారం స్వాధీనం చేసుకున్నారు. గత కొంత కాలం నుంచి 334 సర్వే నెంబర్‌లో ఎకరం 30 కుంటల భూమి రాయల పుష్పవతి మొదలగు వారు ప్రభుత్వం మధ్య వివాదస్పదంగా కొనసాగుతూ వస్తుంది. ఎంతో విలువైన ఈ భూమి ఎ కరం 30 కుంటలు ప్రభుత్వ భూమిగా ఇటీవల ఆర్డీవో స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి ఆదేశాలు జారీ



చేయడం జరిగింది. ఇట్టి భూమి తమ ఆదీనంలో ఎప్పటి నుండో ఉంటుందని, తమకు హక్కులు ఉన్నాయంటూ రాయల పుష్పవతి హైకోర్టు నుండి స్టే తీసుకురావడం జరిగింది. ఇట్టి ప్రభుత్వ భూమిలో కాకర్లపల్లి, సత్తుపల్లి ప్రాంతానికి చెందిన దళితులు గుడిసెలు వేసుకొని ఆక్రమించుకోవడం జరిగింది. ఒక పక్క రాయల పుష్పవతి కోర్టులో వాదన జరుగుతుండగా, మరో వక్క దళితులు ఆక్రమించుకొని గుడిసెలు వేసుకోవడంతో ఆ ప్రాంత మంతా ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే స్థలంలో ఆదివాసీలకు చెందిన మరి కొందరు తమదే భూమి అంటూ ఇటీవల ఆక్రమించుకోవడానికి రావడంతో ఆ ప్రదేశం అటు దళితులు, గిరిజనులు, గిరిజనేతరుల మధ్య వివాదాలు నెలకొనడంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ కలగజేసుకొని ఖమ్మం అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే వారి ప్రకారం ఇట్టి ప్రభుత్వ భూమిని పోలీస్ బందో బస్త్ మధ్య తహసీల్దార్ స్వాధీనం చేసుకొని ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బందో బస్త్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సత్తుపల్లి సిఐ క రుణాకర్ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు బి రాము, సురేష్, సూరజ్, రవి, ఉమెన్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుల్స్ మొత్తం 40 మంది సిబ్బంది బందోబస్త్‌లో పాల్గొన్నారు.




## నూతన దంపతులను ఆశీర్వదించిన జైల్ డిఐజి సూపరిండెంట్



*తల్లాడ, మే 24, ప్రభాతవార్త*
మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గండు రాముడు కుమార్తె గండు ఉమా (జైలు వార్డెన్), కాటూరి సురేష్ (జైలు వార్డెన్) నూతన దంపతుల రిసెప్షన్ వేడుకలో బుధవారం వరంగల్ జైల్ డిఐజి డాక్టర్ శ్రీనివాస్, ఖమ్మం జిల్లా సూపరిండెంట్ శ్రీధర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. సాయిబాబా కళ్యాణ మండపంలో జరిగిన ఈ రిసెప్షన్ కార్యక్రమంలో వారితో పాటు గండు రాముడు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం ఓసీని సందర్శించిన సింగరేణి జీఎం

*సత్తుపల్లి, మే 24, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిని కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ బుధవారం సందర్శించారు. కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో వెలికి తీసే మట్టి వల్ల వ్యవసాయానికి ఉపయోగపడే రెండు చెరువులకు నీరు రాకుండా అడ్డుగా ఉన్నాయని, అట్టి చెరువులకు కాలువలకు ఇటీవల కిష్టారం రైతులు కలెక్టర్‌ను కలిసి విన్నవించడం జరిగింది. రైతులకు సంబంధించిన తిమ్మన చెరువు, పెద్ద చెరువు కింద 150 ఎకరాల సాగుభూమి చేస్తున్నామని, ఈ చెరువులకు నీరు రావడానికి కాలువ ఏర్పాటు చేయాలని రైతులు సూచనల మేరకు బుధవారం జనరల్ మేనేజర్ , పీవో ఎంవి.



నర్సింహారావులు పరిశీలించి వారం రోజులలో కాలువ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా చెరుకుపల్లి వద్ద నిర్మించినటువంటి ఇళ్ల నుంచి పొలాలకు వెళ్లడానికి రహదారులు కూడా ఏర్పాటు చేస్తామని, అదే విదంగా కిష్టారం గ్రామం మీదుగా బొగ్గు లోడింగ్ చేసే సమయంలో వచ్చే దుమ్ము, దూలి రాకుండా నివారణ చర్యలు చేపడతామని జీఎం తెలిపారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకత మరియు రక్షణ చర్యల గురించి అధికారులతో సమీక్షించారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో నిర్మిస్తున్న స్కూల్, అంగన్‌వాడీ, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు, రామాలయం, చెర్వి గురించి మరియు కిష్టారం ఓసి టూ కిష్టారం గ్రామం మధ్య ఎత్తయిన బండ్ నిర్మాణాల గురించి అధికారులతో జీఎం రమేష్ చర్చించారు. ఈ కార్యక్రమంలో జీఎం వెంట ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్ బి. రమణరావు, ఓసీ మేనేజర్ బుడగం రామకృష్ణ, సర్వే అధికారి శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ విక్రమ్, ఏరియా సర్వే ఆఫీసర్ సదానందం, ఏరియా ఎస్టేట్ అధికారి శౌర్య, ఎన్విరాన్మెంట్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పీహెచ్‌సిలో టీబీ నిక్షయ్ దివాస్



*తల్లాడ, మే 24, ప్రభాతవార్త*
తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో బుధవారం టీబీ నిక్షయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ నోడల్ పర్సన్ పెద్ద పుల్లయ్య, టీబీ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ వై. సురేష్‌లు మాట్లాడుతూ టీబీ నిక్షయ్ దివాస్ కార్యక్రమం ప్రతి నెలా 24వ తేదీన నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధిపై అవగాహన కల్పించడం, ప్రజల్లో టీబీ వ్యాధిపై అపోహలను తొలగించడం, టీబీ వ్యాధిగ్రస్తులకు మనోధైర్యాన్ని కల్పించడం తద్వారా టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఏకం చేసే ప్రయత్నం చేయటం టీబీ వ్యాధికి సంబంధించిన మందులు, పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అలాగే రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న ఫుడ్ బాస్కెట్ కిట్ల గురించి టీబీ వ్యాధి లక్షణాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం త్రివేణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిల్లులు లేకుండా ఎరవులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**సీఐ కరుణాకర్, ఏడి నర్సింహారావు**

*సత్తుపల్లి, మే 24, ప్రభాతవార్త:*
ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా ఎరువులు, పురుగుమందుల విత్తనాల డీలర్లు రైతుల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని బిల్లులు లేకుండా ఎరువుల, విత్తనాలు, పురుగుమందులు అమ్మినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ టి. కరుణాకర్, వ్యవసాయ శాఖ ఏడి యు. నర్సింహారావులు డీలర్లను హెచ్చరించారు. సత్తుపల్లి మండలంలోని కొత్తూరు రైతు వేదికలో వ్యవసాయశాఖ మరియు పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రైతు వేదిక నందు డీలర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా లైసెన్స్‌లు తీసుకొని వ్యాపారం నిర్వహిస్తున్న విత్తన, పురుగు మందులు, మరియు ఎరవుల డీలర్లు అందరూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని, వారు సూచించారు. ప్రధానంగా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులుకానీ ఎటువంటి



ఇన్వాయిస్, బిల్లులు లేకుండా నిల్వ ఉంచిన లేక క్రయ విక్రయాలు జరిపినా సంబంధిత వారిపై చట్ట ప్రకారం క కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డీలర్లు దుకాణాల పరిధిలో ధరల పట్టికలు, స్టాక్ రిజిష్టర్లు అప్‌డేట్ చే యాలని, క్రయ విక్రయాలు ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో అందజే యాలని సీఐ కరుణాకర్, ఏడి నర్సింహారావులు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారి. వై. శ్రీనివాసరావు, టాస్క్‌ఫోర్స్ ఎఎస్ఐ ఎన్. జయబాబు, ఏఈఓ టి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆక్రమాలకు పాల్పడితే పీడీయాక్టు నమోదు చేస్తాం :**
రైతులకు నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు అమ్మినట్లయితే విత్తన చట్టం 1966



ప్రకారం డీలర్ల పై పీడి యాక్టు నమోదు చేస్తామని ఏడిఏ నర్సింహారావు, వేంసూరు ఎస్ఐ సురేష్‌లు డీలర్లను హెచ్చరించారు. వ్యవసాయ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేంసూరు రైతు వేదిక వద్ద బుధవారం మండలంలోని విత్తన డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విత్తన డీలర్లు లైసెన్స్ కలిగి ఉండాలని, స్టాక్ రిజిస్టర్, మరియు విత్తన ధరలు పట్టికలు ఏర్పాటు చేయాలని డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి రాంమ్మోహన్‌రావు, సొసైటీ సెక్రటరీలు, ఆగ్రోస్ డీలర్లు పాల్గొన్నారు.

## వరి గడ్డి వాము దగ్ధం

*కల్లూరు, మే 24, ప్రభాతవార్త*
మండల పరిధిలోని వాచ్యానాయక్ తండా గ్రామంలో గురువారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు బానోత్ రాందాస్‌కు చెందిన సుమారుగా నాలుగు ఎకరాల్లో ఉన్న వరిగడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది. పోలీస్ సమాచారం మేరకు సత్తుపల్లి ఫైర్ ఇంజన్ సిబ్బంది స్పందించి గ్రామంలో ఉన్న వరిగడ్డి వాము కాలుతున్న మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఆరిఐ అన్వర్ ఆస్తి నష్టం సుమారు రూ. 40 వేల వరకు ఉంటుందని అంచనా వేశారు. కల్లూరు పోలీస్‌శాఖ సిబ్బంది, సత్తుపల్లి ఫైర్ ఇంజన్ సిబ్బంది, సహకరించారు.



## నాణ్యమైన విత్తనాలనే డీలర్లు విక్రయించాలి...

*కామేపల్లి, మే 24, ప్రభాతవార్త :*
కామేపల్లి రైతు వేదికలో విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో బుధవారం మండల స్థాయిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నకిలీ విత్తనాలపై ఖమ్మం ఏడీఏ ఏ శ్రీనివాసరావు, ఏవోబి తారాదేవిలు అవగాహన కల్పించారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులనే9 రైతులకు విక్రయించాలని అన్నారు. షాప్ ఎదుట అందుకు సంబంధించిన స్టాకు బోర్డును ప్రదర్శించాలని, స్టాక్ బుక్‌లో స్టాక్ ఎంట్రీ చేయాలని, రైతులకు కొనుగోలుకు సంబంధించిన రశీదులను అందజేయాలని అన్నారు. నాణ్యత లేని విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు



హెచ్చరించారు. ఈ సమావేశంలో డీలర్లు కె కిషోర్, గంగారపు నాగేశ్వరరావు, కె ఉపేందర్‌రెడ్డి, భూక్యా శ్రీను, నూకల నరేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులు అలవర్చుకోవాలి

*నేలకొండపల్లి, మే 24 (ప్రభాతవార్త):*

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవలసిన అవసరం ఎంతో ఉందని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. బుధవారంరాజేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు రైతులకు పచ్చిరొట్ట ఎరువులను నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య పంపిణీ చేసారు. ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో వెయ్యి క్వింటాలు జీలుగ, 50 క్వింటాళ్ళు జనుము, 70 క్వింటాళ్ళు పిల్లి పెసర అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. కావలసిన రైతులు సబ్సిడీ ధరలో పొందవచ్చునని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఏవో కే.అరుణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, రాజేశ్వరపురం ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, రాజేశ్వరపురం పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణమూర్తి, అమ్మగూడెం గ్రామ సర్పంచ్ గండు సతీష్, పాల్గొన్నారు.






## ఉపాధి పనుల దగ్గర మౌలిక వసతులు కల్పించాలి



*నేలకొండపల్లి, మే 24 (ప్రభాతవార్త):*

ఉపాధి హామీ పనుల దగ్గర కూలీలకు తగిన మౌలిక వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రా శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు వ్యవసాయ కార్మికులు నినాదాలు చేస్తూ ప్రదర్శనగా మండల పరిషత్ కార్యాలయం వరకు వెళ్ళి స్థానిక ఎంపిడివో కే.జమలారెడ్డికి వినతిపత్రం అందచేసారు. అంతకు ముందు రావెళ్ళ భవన్ నందు మండల వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని చేసే దగ్గర మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ పంపిణీ చేయాలని, ఎండల దృష్ట్యా కూలీలకు నీడ సౌకర్యం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.272లు ఇవ్వాలని, కూలీబందు ప్రకటించాలని, జీవిత భీమా సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి, మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పడిశాల పుణ్యవతి, మున్నంగి లక్ష్మీ, పెద్దపాక మల్లేశ్వరరావు, ముకరాల నర్సింహరావు, మార్తి గోవిందు, భూక్య జ్యోతి, పోతనబోయిన పెరుమాళ్ళు, ఎడవల్లి సైదమ్మ, వెంకటప్పయ్య, మధు, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా



భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా



నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఎస్పీ చేతుల మీదుగా ఎస్సైకి ప్రశంసా



*లక్ష్మీదేవిపల్లి, మే 24 - (ప్రభాతవార్త):*

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఎస్పీ వినీత్ నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో వర్టికల్స్ వారీగా విధుల్లో ప్రతిభ కనపర్చిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్‌ను అభినందించి ప్రశంసా

## కళ్యాణలక్ష్మి పథకం పేదింటి బిడ్డలకు వరం

### ముఖ్యమంత్రి సహాయనిధి అభాగ్యులకు కొండంత అండ

*మునగాల, మే 24 (ప్రభాతవార్త*

పేదింటి ఆడపడుచుల కళ్యాణం తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో మేనమామగా ఉంటూ వారి కళ్యాణానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా ఉంటూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండలంలోని 154 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద 1.54,17,864 విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అదే విధంగా 21 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ. 6,77,500 విలువ గల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అభాగ్యులకు కొండంత అండగా ఉంటుందన్నారు. అనారోగ్యానికి గురై ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం కెసిఆర్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఆర్థిక సహాయం అందజేసి ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానంలో ఉందన్నారు. అనంతరం లబ్దిదారులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర అజయ్‌కుమార్, యలకా బిందు నరేందర్‌రెడ్డి, నల్లపాటి ప్రమీల అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు

### - విజేతలకు బహుమతులు అందజేసిన అదనపు కలెక్టర్



*కొత్తగూడెం స్పోర్ట్స్, మే 24 - (ప్రభాతవార్త):*

సీఎం కప్ క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయిలో మన జిల్లాకు బహుమతులు తేవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో 15 నుంచి 36 సంవత్సరాలు వయస్సు కలిగిన



యువతీ యువకులు నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు మండల స్థాయిలో, 22 నుంచి 24వ తేదీ వరకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. విజేతలైన



వారు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. 28 నుంచి 31వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొని జిల్లాకు బహుమతులు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, పుట్టా శంకరయ్య, జిల్లా క్రీడాధికారి సీతారాం, పీడీలు స్టెల్లా, పీఈటీలు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వాలి



*నేలకొండపల్లి, మే 24 (ప్రభాతవార్త):*

అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వాలని, సొంత జాగా ఉన్న వారందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే జూన్, జులై నెలలో జరిగే ప్రజా పోరాటాలను జయప్రదం చేయాలని ఆయన సిపిఎం శ్రేణులను కోరారు. బుధవారం మంగాపురంతండా గ్రామం నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంగాపురంతండా నూతన గ్రామ సిపిఎం కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కమిటీ కార్యదర్శిగా తేజావత్ కిరణ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా సంజీవ్‌గాంధీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం జోన్ బాధ్యులు, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా నాయకుడు భూక్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షాదిఖానా ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

*హాలియా, (ప్రభాతవార్త), మే 24:*

నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలో షాదిఖానా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ముస్లీం మైనార్టీలు పేదింటి ఆడబిడ్డలకు పెళ్లిళ్ళు చేయాలంటే ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారని, షాదికాణా ఏర్పాటు కొరకు నిధులను మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందించిన మంత్రి తక్షణమే షాదిఖానాకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రాణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

**-రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 24ః**
ప్రణాళికబద్దంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని రైస్ మిల్లులు వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురెశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ధాన్యం కొనుగోలుపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటరియేట్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌లో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం వపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుండిచివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరం 4.5 లక్షల మంది రైతులు నుండి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుండి 38లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోవద్దనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థలం సమస్య ఉందని, దీని వల్ల లారీల ముమెంట్, మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుదుందని, దీనిని నివారించేందుకు ప్రత్యా మ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొ న్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కోనుగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తాత్కాలికంగా ఇంటర్మీడియట్ గోడౌన్లలో భద్రప ాచాలని చెప్పారు. ధాన్యం భద్రపరిచేందుకు జిల్లా ఇంటర్మీడియట్ గోడౌన్లను గుర్తించాలని మంత్రి ఆదేశించారు.

రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అధనపు కలెక్టర్ , పౌర సరఫరాలు, సహకార శాఖ , డీఆర్‌డీవో, జీసీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 22వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొను గోలు చేశామని , ఇంకా 25 వేల మెట్రిక్ టన్ను ల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. రైస్ మిల్లులు వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా కేటాయి ంచిన ధాన్యాన్ని రైస్ మిల్లర్స్ జాప్యం చేయకు ండా దిగుమతి చేయాలన్నారు. మిల్లుల్లో స్టాకు ఉందన్న సాకుతో జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. దిగుమతిపై పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా ప్రతి రోజు ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనుగోలు ప్రక్రి య జరిగే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, సహాయ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, జీసీసీ డీయం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మండల ఇంటర్ టాపర్‌కు కలెక్టర్ సన్మానం

**అశ్వాపురం,మే24,ప్రభాతవార్త.**
అశ్వాపుర ం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి మొదటి సంవత్సరంలో 470కి 460మార్కులు సాధించి మండల టాపర్‌గా,భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన జక్క నాగఅక్షయను బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శాలువాతో సన్మానించి ఐఐటి,జేఈఈ పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీలో చదివి,కార్పోరేట్ కళాశాలలతో పోటీపడి మార్కులు సాధించడం గర్వకారణమని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చదివించి వారికి మంచి భవిష్యత్తును అందించాలని కోరారు.మంచి ఫలితాలు సాధించడంపట్ల కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్‌ను అభినందించారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
పెనుబల్లి, కొణిజర్ల, కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364


# రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల ప్రణాళిక తయారు చేయాలి





**కొత్తగూడెం క్రైం, మే 24 – ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ వినీత్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు... జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఇప్పటి వరకు జిల్లా పోలీస్ శాఖ సాధించిన విజయాలను, ఏర్పాటు చేసిన కార్యక్రమాల గురించి ప్రజలు తెలిసే విధంగా ఒక ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను గురించి నేరాలను అదుపు చేయడానికి అవలంభిస్తున్న విధి విధానాలను చాటి చెప్పే విధంగా ప్రతీ ఒకనకరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండిగ్ కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిసూనత ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విధుల పట్ల నిబద్దతతో, నిష్పక్షపాతంగా వ్యవహరిసూనత నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసూనత బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలని కోరారు. అనంతరం వర్టికల్స్ వారీగా విధుల్లో ప్రతిభ కనపర్చిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.